


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


షైనింగ్ స్టార్స్ వేదికపై విద్యార్థుల కలలు..




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 174 | మంగళవారం 30- 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసిపి

**రైతులు ఎరువుల, పురుగు మందులు తగ్గించాలి**

**భూసారం దెబ్బతినకుండా ఉద్యాన పంటలు వేయాలి**

**ఏరువాక కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు**




## ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి

**అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు గర్వపడాలన్న సీఎం**

**నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థలకు ఆదేశం**

**కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడి**

**ప్రతి రెండు నెలలకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్ష జరుపుతామన్న చంద్రబాబు**

**అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు ఐకానిక్‌గా ఉండాలని సూచన**



## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం



**ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేందకరన మోడీ**

భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది.

## ప్రభుత్వ స్కూళ్లలో సీట్ల కోసం రికమెండేషన్ అడిగే రోజులు వచ్చాయి

**షైనింగ్ స్టార్లే ప్రభుత్వ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్లు అన్న మంత్రి లోకేశ్**

**వచ్చే ఏడాది ప్రైవేటు నుంచి 2 లక్షల మందిని ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించడమే లక్ష్యం**

**విద్యార్థుల కోణం నుంచే విద్యాశాఖలో సంస్కరణలు చేపట్టామని వెల్లడి**



## వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

**రెండు భుజాలకు గాయాలతో బాధపడుతున్న పవన్**

**కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో చేరనున్న డిప్యూటీ సీఎం**

**ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ముంబై పయనం**



## గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాం.. ఆస్తులు జప్తు చేశాం



**గంజాయి సాగును రికార్డు స్థాయిలో సున్నాకు చేర్చామన్న అనిత**

**దీని కారణంగా క్రైమ్ రేటు 14 శాతం తగ్గిందని వెల్లడి**

**ఈగిల్ వింగ్ అద్భుతమైన ఫలితాలను సాధిస్తోందని కితాబు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగును రికార్డు స్థాయిలో దాదాపు సున్నాకు చేర్చామని,

దీని కారణంగా ఏపీలో నేరాల రేటు ఏకంగా 14 శాతం తగ్గిందని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు.

## అమెరికా వర్సెస్ ఇరాన్: దోహా చర్చలపై తీవ్ర గందరగోళం!



**దోహాలో ఇరాన్‌తో చర్చలన్న ట్రంప్**

**సమావేశం ఏదీ లేదన్న ఇరాన్**

**పరస్పర ప్రకటనలతో దౌత్యపరమైన గందరగోళం**

**రాజకీయ అస్థిరతలో తాత్కాలిక కాల్పుల విరమణ**

**మధ్యవర్తుల ద్వారా విడివిడిగా భేటీలు**

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య చర్చల వ్యవహారం తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఇరాన్‌తో ఖతార్ రాజధాని దోహాలో చర్చలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు



## భారీ కోత

**పొగాకు ఉత్పత్తి పరిమాణం తగ్గింపు**

**రానున్న సీజన్‌కు రాష్ట్రంలో 81 మిలియన్ కిలోలకే అనుమతి**

**ప్రభుత్వాల నుంచి సంకేతాలు**

**గతంతో పోల్చితే 43శాతం తగ్గుదల**

**అనధికార సాగు కట్టడికి చర్యలు**

**ప్రస్తుత కొనుగోళ్లపైనా అధికార యంత్రాంగం పర్యవేక్షణ**

**వేలం కేంద్రాల వద్ద వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో నిఘా**

**వెల్లంపల్లిలో వేలంను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి**

**ఒంగోలు-2 వద్ద ఏరువాకలో పాల్గొన్న బోర్డు చైర్మన్, ఈడీ**

వచ్చే సీజన్ పొగాకు పంట ఉత్పత్తి పరిమాణంలో భారీగా కోతపడనుంది. రాష్ట్రంలో కేవలం 81 మిలియన్ కిలో లకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. ఆమేరకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి పొగాకు బోర్డుకు స్పష్టమైన సమాచారం అందింది. అదేసమయంలో పంట ఉత్పత్తి ఎక్కువకాకుండా, అనధికారిక సాగు

## అమెరికా వరదల్లో తెలుగు టెకీ దుర్మరణం

**అమెరికాలో వరదలకు ఏపీకి చెందిన యువకుడు బలి**

**కాన్సస్ వరదల్లో కొట్టుకుపోయిన టెకీ వెంకటేశ్**

**బాపట్ల జిల్లా దేవరపల్లి వాసిగా గుర్తింపు**

**కారుతో సహా వరద నీటిలో కొట్టుకుపోవడంతో దుర్ఘటన**

అమెరికాలో ఉన్నత భవిష్యత్తు కోసం వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ యువకుడు ఆకస్మిక వరదలకు



## భారత్-అమెరికా చారిత్రక వాణిజ్య ఒప్పందం.. తుది అంకానికి చర్చలు



**చర్చలు 99 శాతం విజయవంతంగా పూర్తి**

**చివరి ఒక శాతంపైనే ప్రస్తుతం కసరత్తు**

**ఇరు దేశాల దౌత్యంలో కీలక ముందడుగు**

**పీటీఏజీ ప్రతినిధి సెర్గియో గోర్ వెల్లడి**

భారత్, అమెరికా దేశాల మధ్య ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం తుది అంకానికి చేరుకుంది. ఇరు దేశాల మధ్య చర్చలు దాదాపు 99 శాతం పూర్తయ్యాయని, చివరి 'ఒక శాతం' సాంకేతిక, విధానపరమైన అంశాలపై మాత్రమే ప్రస్తుతం కసరత్తు జరుగుతోందని ప్రెసిడెన్షియల్ టాస్క్‌ఫోర్స్ ఆన్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అండ్ గ్రోత్ (పీటీఏజీ) ప్రతినిధి సెర్గియో గోర్ వెల్లడించారు.అమెరికాలో జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో వాణిజ్య బంధాన్ని మరింత

# వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం ముంబైకి వెళ్లారు. కొంతకాలంగా ఆయనను ఇబ్బంది పెడుతున్న భుజం గాయానికి సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది. తాను వరుసగా సినిమాలు చేసిన సమయంలో తగిలిన గాయాలు ఇప్పుడు బాధిస్తున్నాయని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇటీవల ఆయనకు సైనస్ శస్త్రచికిత్స కూడా జరిగింది.

## గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాం.. ఆస్తులు జప్తు చేశాం: అనిత

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నెట్‌వర్క్‌ను కూకటి వేళ్లతో పెకలించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వింగ్ 'ఈగల్' టాస్క్‌ఫోర్స్ క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తోందని హోంమంత్రి కొనియాడారు. ఈ స్పెషల్ ఆపరేషన్ల ద్వారా ఇప్పటివరకు దాదాపు 1.20 లక్షల కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, శాస్త్రీయ పద్ధతుల్లో పూర్తిగా దహనం చేసినట్లు తెలిపారు. కేవలం మత్తు పదార్థాలను సీజ్ చేయడమే కాకుండా... అంతరాష్ట్ర స్మగ్లర్లకు చెందిన సుమారు రూ. 24 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసిందని వెల్లడించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు మాఫియాపై ఉక్కుపాదం మోపేలా రాబోయే రోజుల్లో ఏజెన్సీ ఏరియాల్లో తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని, డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించడానికి 'ఈగల్' కొత్త వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చామని అనిత తెలిపారు.

# భారీ కోత

జరగకుండా పర్యవేక్షించేందుకు కలెక్టర్ల నేతృత్వంలో అధికార యంత్రాంగాన్ని కూడా రంగంలోకి దించుతున్నారు. ఇప్పటివరకు బోర్డు పర్యవేక్షణ మాత్రమే ఉండటంతో అదనపు సాగు పెద్దఎత్తున ఉంటోంది. దీంతో ఉత్పత్తి భారీగా పెరిగి మార్కెట్లో సంక్షోభం తలెత్తుతుండటంతో ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాయి. వచ్చే సీజన్ (2026-27)కు పొగాకు పంట ఉత్పత్తి పరిమాణంలో భారీగా కోతపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఆ మేరకు ప్రభుత్వాలు బోర్డుకు దిశానిర్దేశం చేశాయి. ప్రస్తుత సీజన్ పొగాకు మార్కెట్ తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొంటూ చివరికి రోజువారీ సగం బేళ్లు తిరస్కరణకు గురవడంతోపాటు భారీగా ధరలు తగ్గి రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. ఈనేపథ్యంలో రైతు సంఘాలు ఆందోళనలను ఉధృతం చేశాయి. అదేసమయంలో బోర్డు అధికారులు, అధికార పార్టీ నేతలపై రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. పదిరోజుల క్రితం స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి కీలక సమీక్ష చేశారు. సగటు ధర కిలో రూ.200కు తగ్గరాదని, నోబిడ్‌లు ఉండకూడదని ఆదేశించారు. అయినా మార్కెట్లో ఆశించిన మార్పు కనిపించలేదు. ప్రస్తుత పరిస్థితికి మూడు ప్రధాన కారణాలను బోర్డు, ప్రభుత్వాల దృష్టికి వ్యాపారులు తీసుకెళ్లారు. అందులో సిగరెట్ ఉత్పత్తులపై జీఎస్టీ పెంపు, పశ్చిమాసియాలో యుద్ధవాతావరణం, అంతకు మించి స్థానికంగా భారీగా పంట ఉత్పత్తి కావడమని చెప్పారు. పలు ఇతర దేశాల్లో పంట భారీగా ఉత్పత్తి కావడంతో విదేశీ వ్యాపారులు ఇక్కడి పంటకు ధరలు కాదు కదా ఆర్డర్లు ఇవ్వడానికి కూడా సకాలంలో ముందుకు రావడం లేదని వివరించారు.

**అధిక ఉత్పత్తే ప్రధాన కారణం** వ్యాపారులు చెప్పిన మూడు ప్రధాన కారణాల్లో ఒకటైన జీఎస్టీ తగ్గింపునకు కేంద్రం సముఖంగా లేదు. రెండో కారణమైన పశ్చిమాసియా పరిస్థితులు ఇంకా కుదటపడలేదు. ఆ రెండు అంశాలు వెనక్కు వెళ్లినా మార్కెట్ సంక్షోభంలోనే కొట్టుమిట్టాడటానికి పెరిగిన పంట ఉత్పత్తే ప్రధాన కారణంగా, ప్రతిబంధకంగా నిలిచింది. దీంతో ఈ అంశంపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దృష్టి సారించాయి. ప్రస్తుత సీజన్(2025-26)లో రాష్ట్రంలో 142 మిలియన్ కిలోలకు అనుమతి ఇస్తే 230 మిలియన్ కిలోల ఉత్పత్తి వచ్చినట్లు అంచనా వేశారు. అంటే దాదాపు 88 మిలియన్ కిలోలు అధికంగా పండింది. దీంతో వచ్చే సీజన్ (2026-27)లో పంట ఉత్పత్తిని ఆమేర తగ్గించడం ద్వారా ప్రస్తుత సీజన్‌లో పండిన పంట కొనుగోళ్లకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వాలు భావించాయి. ఈక్రమంలో రానున్న సీజన్‌కు గతంలో వలే 142 మిలియన్ కిలోలు ఉత్పత్తి ఖరారు లక్ష్యంతో ఈనెల 25న పొగాకు బోర్డు పాలక మండలి సమావేశమైంది. ఆఖరు నిమిషంలో ప్రభుత్వం నుంచి వచ్చిన సంకేతాలతో ఉత్పత్తి పరిమాణం ఖరారు చేయకుండా సమావేశం ముగించారు.

**యంత్రాంగానికి నియంత్రణ బాధ్యతలు** రానున్న సీజన్‌కు 81 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి మాత్రమే అనుతించాలని ప్రభుత్వాలు పొగాకు బోర్డుకు సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. అనధికార పంట సాగు, ఉత్పత్తి నియంత్రణ పొగాకు బోర్డుకే పరిమితం కాకుండా కలెక్టర్ల నేతృత్వంలో వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు కూడా రంగంలోకి దించనున్నాయి. ఆమేరకు ప్రభుత్వం నుంచి సమాచారం అందినట్లు కలెక్టర్ రాజాబాబు ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఈక్రమంలోనే ప్రస్తుత కొనుగోళ్లపై కూడా పర్యవేక్షణ పెడుతున్నామని చెప్పారు. డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు తరచూ వేలం కేంద్రాలను సందర్శించి మార్కెట్ తీరు పరిశీలిస్తారని, అలాగే వ్యవసాయశాఖ ఏడీలు కేంద్రాల్లో రోజువారీ వేలం పర్యవేక్షించి సీఎం ఆదేశాలకు అనుగుణంగా ధరలు వచ్చేలా, నోబిడ్‌లు తగ్గేలా చర్యలు తీసుకుంటారన్నారు. మరోవైపు జిల్లాకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వెల్లంపల్లిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. ప్రభుత్వం రైతుల తరపున ఉందన్న సంకేతాలను ఇచ్చారు. అక్కడికి వచ్చిన బోర్డు చైర్మన్, ఈడీలకు రైతుల సమక్షంలోనే పలు సూచనలు చేశారు.

**ఘనంగా ఏరువాక.. ఉత్పత్తిపై స్పష్టత** ఏటా ఒంగోలు-2 వేలం కేంద్రం వద్ద రైతు కమిటీలు నిర్వహించే ఏరువాక సోమవారం జరిగింది. రైతు కమిటీ అధ్యక్షుడు వడ్డెళ్ల ప్రసాద్ ఇతర నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగగా అరకలు కట్టి పొలం దున్నారు. బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీ, ఇతర అొధికారులు, పలు ప్రాంతాల నుంచి వచ్చిన రైతు ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వేలం కేంద్రం ఆవరణలో సూపరింటెండెంట్ జె.తులసి అధ్యక్షతన సభ నిర్వహించారు. రానున్న సీజన్‌కు కేవలం 81 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తికి మాత్రమే అనుమతివ్వనున్నట్లు ఈ సందర్భంగా చైర్మన్ యశ్వంత్‌కుమార్, ఈడీ విశ్వశ్రీ స్పష్టం చేశారు. ఆ ప్రకారమే పంట సాగు, ఉత్పత్తి చేయాలని సూచించారు. ప్రస్తుత ఏడాది పండిన పంట మొత్తాన్ని కొనుగోలు చేసేందుకు బోర్డు ద్వారా అన్ని చర్యలు తీసుకుంటున్నామని నిరంతరం వ్యాపారులతో చర్చలు సాగిస్తున్నామన్నారు. రైతులు అధైర్యపడి అక్రమంగా బయట అమ్మకాలు చేయవద్దని సూచించారు. బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్, ఒంగోలు ప్రాంతీయ మేనేజర్ జీఎల్‌కే.ప్రసాద్, బోర్డు విస్తరణ మేనేజర్ జె.సురేఖ, రైతుప్రతినిధులు యర్రమనేని శేషయ్య, పెనుబోతు సునీల్ పాల్గొన్నారు.

## ఇస్లామిక్ పండితుడు సల్మాన్ నద్వీ కన్నుమూత

యోధ్య రామ జన్మభూమి - బాబ్రీ మసీద్ వివాదానికి చర్చల మార్గాన్ని బహిరంగంగా సమర్థించిన ప్రముఖ ఇస్లామిక్ పండితుడు మౌలానా సల్మాన్ నద్వీ(72) లఖ్‌నవూ లో కన్నుమూశారు. మత సామరస్యం, పరస్పర సంభాషణకు ప్రాధాన్యం ఇచ్చిన ముస్లిం మతపెద్దగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన.. అనారోగ్య సమస్యలతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 2018లో అయోధ్య వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం కనుగొనే ప్రయత్నాల్లో భాగంగా ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్‌తో నద్వీ పలుమార్లు సమావేశమయ్యారు. వివాదాస్పద స్థలంలో రామమందిర నిర్మాణానికి అవకాశం కల్పిస్తూ, మసీదును ప్రత్యామ్నాయ స్థలంలో నిర్మించవచ్చని ఆయన ప్రతిపాదించారు. ఈ అభిప్రాయాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీయడంతో.. కొందరు ప్రశంసించగా, మరికొందరు విమర్శించారు. అయితే.. నద్వీ అభిప్రాయాలను ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధికారిక వైఖరిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. దీంతో నద్వీ ఆ సంస్థ నుంచి వైదొలిగారు. చివరకు.. అయోధ్య వివాదం 2019 నవంబరులో సుప్రీంకోర్టు చారిత్రక తీర్పుతో ముగిసింది. దీని ప్రకారం రామమందిర నిర్మాణానికి మార్గం సుగమం కావడం సహా మసీదు నిర్మాణం కోసం ప్రత్యామ్నాయంగా ఐదెకరాల భూమిని కేటాయించాలని న్యాయస్థానం ఆదేశించింది. ప్రముఖ నద్వీ పండితుల కుటుంబానికి చెందిన మౌలానా సల్మాన్ నద్వీ.. దేశంలో అత్యంత గౌరవనీయమైన ఇస్లామిక్ సెమినరీలలో ఒకటైన లఖ్‌నవూలోని దారుల్ ఉలూమ్ నద్వతుల్ ఉలమాతో అనుబంధం కలిగి ఉండేవారు.

# భారత్-అమెరికా చారిత్రక వాణిజ్య ఒప్పందం.. తుది అంకానికి చర్చలు

బలోపేతం చేసుకోవడానికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. "మేము భారత్‌తో ఒప్పందానికి చాలా దగ్గరగా ఉన్నాము. చర్చలు దాదాపు ముగింపు దశకు వచ్చాయి. చివరి ఒక శాతం అంశాలను కూడా ఇరు దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా త్వరలోనే కొలిక్కి తెస్తాం" అని గోర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా సాంకేతికత, రక్షణ, వ్యవసాయం, కీలకమైన ఇంధన రంగాలలో పరస్పర సహకారం పెరగడానికి ఈ డీల్ దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఇరు దేశాల దౌత్యవేత్తలు, వాణిజ్య ప్రతినిధులు జరిపిన నిరంతర చర్చల ఫలితంగానే ఈ పురోగతి సాధ్యమైందని పీటీఏజీ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికాలో కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఈ ఒప్పందం అత్యంత కీలకమైనదిగా మారనుంది. మిగిలివున్న ఆ చివరి ఒక శాతం అంశాలపై ఇరు పక్షాలు ఏకాభిప్రాయానికి వస్తే, అతి త్వరలోనే ఇరు దేశాల అగ్రనేతల సమక్షంలో ఈ మెగా ట్రేడ్ డీల్‌పై అధికారికంగా సంతకాలు జరిగే అవకాశం ఉంది. ఈ ఒప్పందం పూర్తయితే ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనూ సరికొత్త మార్పులు వస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## అమెరికా వర్సెస్ ఇరాన్: దోహా చర్చలపై తీవ్ర గందరగోళం!

డొనాల్డ్ ట్రంప్ నొక్కిచెబుతుండగా, అలాంటి సమావేశమేదీ ఖరారు కాలేదని ఇరాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇరు దేశాల నుంచి వస్తున్న ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలు, ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందంపై తీవ్ర అనిశ్చితిని రేకెత్తిస్తున్నాయి. వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడిన డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అణు కార్యక్రమంపై దోహాలో రేపు (బుధవారం) ఒక సమావేశం జరగబోతోందని ప్రకటించారు. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండటాన్ని తాము అంగీకరించబోమని, ఇందుకు ఇరాన్ కూడా అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. దీనికంటే ముందే, ఇరానే స్వయంగా చర్చల కోసం అభ్యర్థించిందని, రేపు దోహాలో భేటీ ఉంటుందని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా వెల్లడించారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ తీవ్రంగా ఖండించారు. రాబోయే రోజుల్లో అమెరికాతో ఎలాంటి చర్చలు ప్రణాళికలో లేవని, ఏ స్థాయిలోనూ వారితో భేటీలు జరగవని స్పష్టం చేశారు. తమ సాంకేతిక బృందం ఈ వారం ఖతార్ వెళ్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ, దానికి అమెరికా అధికారుల రాకతో ఎలాంటి సంబంధం లేదని, దీనిని ద్వైపాక్షిక చర్చలుగా భావించలేమని ఆయన తోసిపుచ్చారు. అయినప్పటికీ, దోహాలో మంగళవారం చర్చలు జరిగే అవకాశం ఉందని ఒక సీనియర్ ఇరాన్ అధికారి రాయిటర్స్‌తో పేర్కొనడం గమనార్హం. ఈ చర్చలు గతంలో స్విట్జర్లాండ్‌లో జరిగిన సాంకేతిక చర్చల్లా కాకుండా, అంతర్జాతీయంగా కీలకమైన ఇంధన రవాణా మార్గమైన హర్మూజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించడం, స్థిరత్వాన్ని తీసుకురావడంపైనే కేంద్రీకృతమవుతాయని సదరు అధికారి వెల్లడించారు. మరోవైపు, అమెరికా-ఇరాన్ సాంకేతిక బృందాలు బుధవారం ఖతార్, పాకిస్థాన్ మధ్యవర్తులతో విడివిడిగా సమావేశమయ్యే అవకాశం ఉందని సమాచారం. అమెరికా తరపున అధ్యక్షుడి ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ఈ బృందానికి నాయకత్వం వహించనున్నారు. గత నాలుగు నెలలుగా సాగుతున్న ఘర్షణలకు ముగింపు పలికేందుకు కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని పరీక్షించేలా.. గత వారాంతంలో ఇరు దేశాల మధ్య క్షిపణులు, డ్రోన్ల దాడులు జరిగాయి. హర్మూజ్ ప్రాంతంలో రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడి చేసిందని ఆరోపిస్తూ అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేయగా, ప్రతిచర్యగా ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఇరు దేశాల మధ్య అణు కార్యక్రమం, ఆంక్షల సడలింపు, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై చర్చలు జరపడానికి ఈ కాల్పుల విరమణ ఒక సదవకాశంగా భావించినప్పటికీ, ఇరుపక్షాలు పరస్పరం నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించుకుంటున్నాయి. ఈ తరుణంలో దోహా చర్చలపై నెలకొన్న గందరగోళం ప్రాంతీయ శాంతి ప్రయత్నాలను మరింత క్లిష్టతరం చేస్తోంది.

## అమెరికా వరదల్లో తెలుగు టెకీ దుర్మరణం

బలయ్యాడు. కాన్సస్ రాష్ట్రంలో సంభవించిన వరదల్లో గల్లంతైన దొప్పలపూడి వెంకటేశ్ (32) మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. కారుతో సహా వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన ఆయన, రెండు రోజుల గాలింపు అనంతరం విగతజీవిగా లభ్యమయ్యారు. వివరాల్లోకి వెళితే.. బాపట్ల జిల్లా పర్చూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్, సుమారు మూడేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. అక్కడ మాస్టర్స్ పూర్తి చేసి నెబ్రాస్కా రాష్ట్రంలోని ఒమాహా నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. శనివారం నాడు కాన్సస్‌లోని వెల్లింగ్టన్ సమీపంలో కారులో ప్రయాణిస్తుండగా, ఎస్. ఆలివర్ రోడ్ వద్ద ఆయన వాహనం ఒక్కసారిగా వచ్చిన వరద ప్రవాహంలో చిక్కుకుని కొట్టుకుపోయింది. ఒక ప్రత్యక్ష సాక్షి కారు నీటిలోకి వెళ్లడం గమనించి అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే, వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో గాలింపునకు తీవ్ర ఆటంకం కలిగింది. రాత్రి సమయంలో గాలింపును నిలిపివేసి, ఆదివారం ఉదయం తిరిగి ప్రారంభించారు. ఈ క్రమంలో ఘటన జరిగిన ప్రదేశానికి సుమారు 1.3 మైళ్ల దూరంలో వెంకటేష్ మృతదేహాన్ని అధికారులు కనుగొన్నారు. ఈ విషయం తెలియగానే వెంకటేష్ తండ్రి దొప్పలపూడి రాంబాబు, ఇతర కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కుమారుడి ఆచూకీ కోసం స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించి, సహాయం చేయాలని కోరారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే.. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు నారా లోకేష్‌కు లేఖలు రాశారు. అమెరికా రాయబార కార్యాలయంతో మాట్లాడి, సహాయక చర్యలు వేగవంతం చేసి, మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# నగరంలో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న మూడు కార్పొరేషన్ ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ రోజు నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. రానున్న ట్రై-కార్పొరేషన్ ఎన్నికల్లో మూడింటికి మూడు స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో తిరగాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యతగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్ నగరం ప్రస్తుతం మజ్లిస్ పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ఏ అధికారులు ఉండాలో, ఎవరు ఎక్కడ పని చేయాలో సెక్రటేరియట్ నుండి కాకుండా దారుసలాం నుండి వచ్చే ఆదేశాలే నిర్ణయిస్తున్నా యని మండిపడ్డారు. ఈ దారుణమైన పరిస్థితి మారాలంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు గతంలో బీఆర్ఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ప్రజలను మోసం చేసి మజ్లిస్ పార్టీకే కొమ్ముకాశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 50 శాతం స్థానాలు అందించి మోదీ ప్రభుత్వానికి అండగా నిలిచారని, అదే నమ్మకంతో రాష్ట్రంలోనూ మార్పు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో,రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'సర్' ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మజ్లిస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. సర్ వస్తుందంటే మజ్లిస్ పార్టీ ఎందుకు అంతగా భయపడుతోంది? పాతబస్తీలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, ఇతర అక్రమ వలసదారుల ఓట్లు ఎక్కడ తొలగిపోతాయోనని వారికి వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మీద నమ్మకం లేకపోవడం శోచనీయమన్నారు.

# వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసిపి

వ్యవసాయ రంగాన్ని వైసీపీ నాశనం చేసిందని.. ఇప్పుడు మళ్లీ ఏదేదో విమర్శలు చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మామిడి, పొగాకు రైతులకు ధరల ఇబ్బంది లేకుండా చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎరువులు, పురుగు మందులను రైతులు తక్కువగా వాడాలని సూచించారు. భూమి ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు 'ఏరువాక'ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో వ్యవసాయానికి కనీస సహకారం లేదని.. విత్తనాల కంపెనీలకు కూడా బకాయిలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. కూటమి అధికారంలో వచ్చాక రాయితీపై రైతులకు విత్తనాలు ఇస్తున్నామన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా ఎరువులను అందిస్తున్నామన్నారు. యాప్ ద్వారా 20 రోజుల్లో 11 లక్షల మంది రైతులు ఎరువులు తీసుకున్నారని తెలిపారు. వీరిలో మూడు లక్షల మందికి పైగా కౌలు రైతులు కూడా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. శాస్త్రవేత్తలు సూచించిన మేరకు మాత్రమే ఎరువులు వేయాలని అన్నారు. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల కోసం రాయితీ ఇస్తున్నామన్నారు. మిర్చిలో పురుగు మందుల అవశేషాలు ఉన్నాయని చైనా మూడు కంటైనర్లు వెనక్కి పంపిందని.. ఈ విషయాన్ని రైతులు గమనించి పురుగు మందులు వాడకం తగ్గించాలని సూచించారు. వరిసాగును తగ్గించాలని చెప్పినా రైతులు పట్టించుకోవటం లేదని.. సరైన లాభాలు లేకపోయినా వరి వేసి నష్టాల పాలవుతున్నారని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు మంచి డిమాండ్ ఉందన్నారు. వ్యవసాయంలో 50 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. ఉద్యాన పంటలలో లక్షా 50 వేల కోట్ల ఆదాయం వస్తోందని తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెప్పారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. వర్జీనియా పొగాకు ధర సరిగా లేదని టోబాకో బోర్డు, వ్యాపారులతో మాట్లాడామన్నారు. కిలో రూ.200 కంటే తక్కువకు కొనడానికి వీల్లేదని చెప్పామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, బూర్ల రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి పెద్దపీత వేశారని తెలిపారు. అనేక రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు. ఎరువులను ఇప్పుడు ఒక యాప్ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. రైతులకు 3 బస్తాల యూరియా ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 2.5 ఎకరానికి ఒక బస్తా డీఏపీ ఇస్తున్నారని.. అలా కాకుండా ఎకరానికి ఒక బస్తా ఇస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల సూచించారు. రైతులకు అన్నదాతా సుఖీభవ ద్వారా ఎంతో లబ్ది చేకూరుతోందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. రైతుల సంక్షేమం కోసం పని చేసే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కొనియాడారు.

## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్య్ర దినోత్సవం

రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గో÷-డలెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

## ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి: సీఎం చంద్రబాబు

దేశం గర్వించే రాజధాని అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, ఇది కేవలం కట్టడాల నిర్మాణం కాదని, ఓ చరిత్ర నిర్మాణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న కాంట్రాక్టు సంస్థలు, తాము ఒక బ్రాండ్‌ను సంపాదిస్తున్నామన్న భావనతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇది యావత్ దేశానికి గర్వకారణంగా నిలవాలి. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా రూపుదిద్దుకుంటున్న అమరావతిలో మేం భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టర్లు పనిచేయాలి" అని సూచించారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువు కంటే ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లు రాష్ట్రానికి ఐకానిక్ నిర్మాణాలుగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో రూ. 50,999 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్‌ఫ్రా, ఎల్పీఎస్ ఇన్‌ఫ్రాతో పాటు కీలకమైన ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. పనుల వేగవంతానికి అవసరమైన యంత్రాలు, మానవ వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు పనుల్లో నిమగ్నమై ఉన్నాయని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా కొండవీటి వాగు, పాలవాగులను వెడల్పు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారని, రెండేళ్లుగా తాము మళ్లీ పనులను గాడిలో పెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలోని పవిత్ర క్షేత్రాల నుంచి మట్టి, నీరు తెచ్చి పునీతం చేసిన ఈ ప్రాంతంలో నిర్మాణాలను అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, అయినా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం అవుతానని తెలిపారు. నిర్మాణాలు పూర్తయ్యాక, ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ సమీక్షలో సీఆర్డీఏ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో సీట్ల కోసం రికమెండేషన్ అడిగే రోజులు వచ్చాయి

వచ్చే ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి కనీసం రెండు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరాలన్నదే తన లక్ష్యమని, ఈ మార్పునకు 'షైనింగ్ స్టార్లే' బ్రాండ్ అంబాసిడర్లని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తులో దేశం మొత్తం ఏపీ విద్యా నమూనా గురించే మాట్లాడుకోవాలని ఆకాంక్షించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్' పేరుతో ఘనంగా సత్కరించారు. తాడేపల్లిలోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో టెన్త్ టాపర్లు 55 మందికి రూ. 30 వేల నగదు బహుమతి, ఇంటర్ టాపర్లు 61 మందికి ల్యాప్‌టాప్‌లు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "నిద్రలో కనిపించేది కల కాదు, మిమ్మల్ని నిద్రపోనివ్వనిదే నిజమైన కల. నిద్రపోకుండా మీరు పడిన కష్టమే మిమ్మల్ని షైనింగ్ స్టార్స్‌గా నిలబెట్టింది. మీరు గెలిచారు, నన్ను గెలిపించారు, మన విద్యావ్యవస్థను గెలిపించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చారు. మీ పనితీరు వల్ల మంత్రిగా నాకు, 2 లక్షల మంది ఉపాధ్యాయులకు గౌరవం పెరిగింది" అని విద్యార్థులను ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం ఎమ్మెల్యేల సిఫార్సులు అడిగే రోజులు వచ్చాయని, మంగళగిరిలో ఒక తల్లి తనను నిడమర్రు స్కూలులో సీటు ఇప్పించాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు.

**విద్యారంగంలో సమూల మార్పులు**విద్యాశాఖను వ్యవసాయంతో పోల్చిన లోకేశ్, ఫలితాలు వెంటనే రావని, నిరంతరం శ్రమిస్తేనే పంట చేతికొచ్చిన ఆనందం దక్కుతుందని అన్నారు. విద్యార్థులను కేంద్రంగా చేసుకుని అనేక సంస్కరణలు చేపట్టామని వివరించారు. "గతంలో పాఠ్యపుస్తకాలపై ముఖ్యమంత్రి, మంత్రుల బొమ్మలుండేవి. నాకు ఆ ఫోటో పిచ్చి లేదు. అందుకే బ్యాగ్‌పై, బెల్ట్‌పై, గుడ్డుపై, స్కూలులో ఎక్కడా బొమ్మలు లేకుండా చేశాం. పాఠశాలల్లో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశాం" అని తెలిపారు. 'వన్ క్లాస్-వన్ టీచర్', డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్, డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు.

# మున్సిపల్ కమిషనర్‌కు 'శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్' కాలనీ సమస్యలపై వినతి






## రెండు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు: కమిషనర్ హామీ

## కాలనీ కమిటీ ప్రతినిధి నాగేంద్రుడు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ

**నంది పత్రిక కల్లూరు** కల్లూరు మండలం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలోని "శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్" కాలనీలో నెలకొన్న పలు దీర్ఘకాలిక, ప్రాథమిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ కాలనీ కమిటీ సభ్యులు, ప్రతినిధి నాగేంద్రుడు ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ గారికి కాలనీవాసులు అత్యవసర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న నరకయాతనను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.కాలనీవాసుల ప్రధాన సమస్యలు ఇవే..

ఇంటి నెంబర్లు, పన్నుల అసెస్‌మెంట్: కాలనీ ఏర్పడి చాలా కాలమైనా ఇప్పటికీ అధికారికంగా ఇంటి నెంబర్లు కేటాయించలేదు. దీనివల్ల కాలనీవాసులకు ఎటువంటి అడ్రస్ ప్రూఫ్ (చిరునామా ఆధారం) లేక ప్రభుత్వ, వ్యక్తిగత పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తక్షణమే సర్వే నిర్వహించి హౌస్ టాక్స్ అసెస్‌మెంట్ చేపట్టాలని కోరారు.పార్కు స్థలం కబ్జా నిరోధం - అభివృద్ధి: కాలనీలోని ప్రభుత్వ పార్కు స్థలాన్ని కొంతమంది స్వార్థపరులు అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఆ స్థలాన్ని సంరక్షించి, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో పాటు కాలనీ పచ్చదనం కోసం 500 మొక్కలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**నల్లమట్టి రోడ్లతో నరకప్రాయం:** వర్షాకాలం ప్రారంభం కావడంతో నల్లమట్టి రోడ్లన్నీ బురదమయంగా మారాయి. కనీసం ఆటో కూడా రాలేని పరిస్థితి నెలకొనడంతో చిన్నపిల్లలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన అంతర్గత రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. **చీకటి సామ్రాజ్యం - వీధి కుక్కల బెడద:** వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో పాములు, తేళ్ల భయంతో ప్రజలు అల్లాడుతున్నారు. మరోవైపు గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు పిల్లలపై, కాలనీవాసులపై దాడులకు తెగబడుతుండటంతో రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

**కమిషనర్ సానుకూల స్పందన..** రెండు రోజుల్లో పనులు ప్రారంభం!కాలనీవాసుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ గారు ఎంతో సానుకూలంగా స్పందించారు. సమస్యల తీవ్రతను అర్థం చేసుకుని, రెండు రోజుల్లోనే కాలనీలో పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని గట్టి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ ప్రతినిధి నాగేంద్రుడితో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసులు, కమిటీ సభ్యులు పాల్గొని కమిషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాధ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మీడియా సమావేశం. .



బ్రహ్మంగారిమఠం దళిత యువకుల మృతిపై మైదుకూరు డిఎస్పి మీడియా సమావేశం..

ఫిబ్రవరి నెల 5వ తారీఖు ఇద్దరు యువకులు కాలువలో పడి మృతి చెందడం జరిగింది..

ఈ విషయంలో దళిత సంఘాలు పలు అనుమానాలను వ్యక్తం చేశాయి.. యువకుల మృతి పై న్యాయం జరగలేదనీ దళిత సంఘాల ఆధ్వర్యంలో చలో కడప కార్యక్రమం చేపట్టినట్లు మా దృష్టికి వచ్చింది..

దళిత సంఘాలు మృతి పై పలు డిమాండ్లు వ్యక్తం చేశారు..

డిమాండ్లలో భాగంగా ఈ కేసును ఐపీఎస్ అధికారితో దర్యాప్తు చేయాలని కోరారు..

వారి విజ్ఞప్తి మీదకు కడప ఎస్పీ నచికేత్ విశ్వనాత్ గారు ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ ఐపీఎస్ గారిని విచారణ అధికారిగా నియమించారు..ఎఫ్ఐఆర్ నమోదులో ఎస్సై చట్టపరంగా చేయలేదన్న అనుమానం వ్యక్తం చేశారు..బ్రహ్మంగారిమఠం ఎస్ఐ మీద కేసు కు సంబంధించి సమగ్ర విచారణ జరిపేందుకు డిఎస్పీ మైదుకూరు వారికీ మేము జారీ చేయడం జరిగింది దానిపై విచారణ జరిపి నివేదిక పంపాలి అని ఎస్పీ గారు కోరడం జరిగింది. .

మృతులతో సహా వెళ్లిన సాక్షి వీడియోను ఖీూా పంపడం జరిగింది..దాని త్వరితగతిన వచ్చేలా స్పెషల్ మెసెంజర్ ను ఏర్పాటు చేసి తెప్పించడానికి ప్రయత్నాలు చేయడం జరిగింది..ఈ సందర్భంగా దళిత సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విరమించుకోవాల్సిందిగా పోలీసు శాఖ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని మరియు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి దళిత సంఘాలు అనుబంధ సంఘాలను కోరడం జరిగింది

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ..



**నంది ప్రతినిధి, జూన్ 29, కడప జిల్లా...** ప్రత్యేక హోదా జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు నేడు కలెక్టరేట్ లోని సభా భవన్ లో జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీమతి నిధి మీనా, ఐఏఎస్ వారు మరియు కడప నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతిహెచ్. ఎ స్. భావన ఐఏఎస్ వారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బూత్ లెవెల్ అధికారులు సహాయ ఎన్నికల నమోదు అధికారులు, ఎన్నికల విభాగ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శ్రీమతి నిధి మీనా ఐఏఎస్ వారు మాట్లాడుతూ, భారత్ ఎన్నికల సంఘం మార్గదర్శాల మేరకు ప్రత్యేక హోటలు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి సర్వే ని పూర్తి చేసి, ప్రతి అర్హుడైన ఓటర్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తాగు లేకుండా ఓటర్ జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. కడప నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్. ఎ స్. భావన, ఐఏఎస్ వారు మాట్లాడుతూ, బి ఎల్ వో లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల సంఘం ఉద్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణల ప్రక్రియ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.

# కడప మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచి పవిత్ర మొహరం రొట్టెల పండుగ..



**వైయస్సార్ కడప జిల్లా.** మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పవిత్ర మొహరం రొట్టెల పండుగ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్. బి అంజద్ భాష, సిఇసి సభ్యులు శ్రీ కే సురేష్ బాబు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. కడప నగరంలోని ఇంటర్నేషనల్ కళ్యాణ మండపం సమీపంలోని కేసీ కెనాల్ పక్కన ఉన్న హాజరత్ సయ్యద్ నాదర్ షావలి దర్గా నందు నిర్వహించిన గంధం మహోత్సవంలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష మాట్లాడుతూ..పవిత్ర మొహరం రొట్టెల పండుగ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుందని, ఇది త్యాగం, సహనం, ఐక్యతకు ప్రతిబింబం. మొహరం సందర్భంగా ప్రజలందరికీ శాంతి సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాన్ భాష, యువజన విభాగమ అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, మహమ్మద్ రఫీ, ఆలీ అక్బర్, షంషేర్, మల్లికార్జున కిరణ్, నాయకులు ఎల్లారెడ్డి, సద్దాం, సమీర్, ఇమ్రాన్, రఘునందన్ రెడ్డి, జాకీర్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు

# ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి: కమ్మరి పార్వతమ్మ

## కల్లూరు మండలంలో 'పల్స్ పోలియో' కార్యక్రమం

## పోలియో చుక్కలు వేసిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్



**నంది పత్రిక, కల్లూరు** సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ఐదేళ్ల లోపు పిల్లల తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పిలుపునిచ్చారు.ఆదివారం కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీలోని 108వ సచివాలయం, ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల, అలాగే బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "పల్స్ పోలియో - జీవితానికి రెండు చుక్కలు" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు.

**పోలియో రహిత సమాజమే లక్ష్యం..** ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ గారు మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తుకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ఐదేళ్ల లోపు పిల్లల తల్లులు, తండ్రులు ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, ఆరోగ్యవంతమైన 'పోలియో రహిత సమాజాన్ని' స్థాపించడంలో భాగస్వాములు కావాలని కోరారు.

**హాజరైన ప్రముఖులు** ఈ మహత్తర కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర గారు, స్థానిక సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది మరియు కాలనీవాసులు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండ సీఎం రిలీఫ్ ఫండ్



## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

## పాణ్యం నియోజకవర్గ లబ్ధిదారులకు రూ. 17.98 లక్షల చెక్కుల పంపిణీ

**నంది పత్రిక కల్లూరు** ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కొండంత అండగా నిలుస్తుందని పాణ్యం ఎమ్మెల్యే, టీడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రూ. 17,98,047/- (పదిహేడు లక్షల తొంభై ఎనిమిది వేల నలభై ఏడు రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు.

**లబ్ధిదారుల వివరాలు:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలను ఈ క్రింది విధంగా ప్రకటించారు.

| క్రమ సంఖ్య | లబ్ధిదారుని పేరు | మంజూరైన మొత్తం (రూపాయల్లో) |
|---|---|---|
| 1 | వెంకటేశ్వర్లు (మరణించారు) | రూ. 8,00,000/- |
| 2 | కే. భూపాల్ ఆచారి | రూ. 6,36,340/- |
| 3 | సులోచనమ్మ (మరణించారు) | రూ. 3,61,707/- |
| లిమొత్తంలి | లిముగ్గురు లబ్ధిదారులులి | లిరూ. 17,98,047/-లి |



కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ లేబర్ కాలనీ రోడ్డు కష్టాలకు అతిత్వరలో పరిస్కారం

## త్వరలో ఆవదూడ వంక సమస్య పరిష్కరిస్తాం .మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ..

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఆర్ ఆర్ లేబర్ కాలనీకి సరైన రోడ్డు వసతి అలాగే రోడ్డు పక్కనే ఉన్న ఆవుదూడ వంకకు ప్రహరీగోడ లేకపోవడం వలన తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని లలితమ్మ వివరించారు.అలాగే అదే రోడ్డులో ప్రతిరోజూ వందలాది మంది స్కూల్ విద్యార్థులు లేబర్ కాలనీ హైస్కూల్ వెళుతుంటారని, ప్రతినెల రేషన్ బియ్యాన్ని మార్కెట్ యార్డు గోడౌనుకు తరలించడానికి వందలాది లారీలు అదే రోడ్డులో తిరుగుతాయని, లారీలు వచ్చినప్పుడు స్కూల్ పిల్లలు అదుపుతప్పి వంకలో పడిపోవడం కూడా ఈమధ్య కాలములో ఎక్కువగా జరుగుతున్నాయని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.గతవారములో ఒక లారీ కూడా అదుపుతప్పి వంకలో పడిపోవడం జరిగిందని లలితమ్మ వివరించారు.వారమురోజుల నుండి సిపిఐ పార్టీ నాయకులు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ధర్నాలు కూడా చేస్తున్నారని,23లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్టు అధికారులు చెబుతున్నారు కానీ లేబర్ కాలనీ ప్రజలకు వివరించకపోవడం విచారకరమైన విషయమని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేయడమే కాకుండా ఈ విషయాలను అన్నింటినీ వివరిస్తూ ఈరోజు లలితమ్మ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎంఈ సత్యనారాయణ,డిఈ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఆవుదూడ వంక సిల్ట్ తీసే సందర్భములో ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి పర్యటించినప్పుడు ఆవు దూడ వంక ప్రహరీగోడ మరియు లేబర్ కాలనీలోకి వెళ్ళే అప్రోచ్ రోడ్డు నిర్మించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అందులో భాగంగానే స్పందించిన అధికారులు లేబర్ కాలనీ అప్రోచ్ రోడ్డు మరియు ఆవుదూడ వంక ప్రహరీగోడ నిర్మాణానికి ఎప్రిల్ 6వ తేదీన ప్రపోజల్స్ పంపించడం జరిగిందని ,మే 4వ తేదీన ప్రభుత్వం నుండి అనుమతి రావడం జరిగిందని జూన్ 26వ తేదీన టెండర్ పిలవడం కూడా అయిందని జూలై 3వ తేదీన టెండర్లు ఓపెన్ చేసి, పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎంఈ సత్యనారాయణ,డిఈ రాజశేఖరరెడ్డి వివరణ ఇచ్చారని మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ వివరించారు.ఏది ఏమైనా సరే ప్రమాదాలు జరగక ముందే అధికారులకు సూచనచేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారికి లలితమ్మ కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండ ప్రమాదము జరిగిన తరువాత మళ్ళీ మళ్ళీ ప్రమాదాలు జరగకుండా ప్రజలను చైతన్యవంతులను చేసిన సిపిఐ పార్టీ వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ,నకులరాజు, సుబ్రహ్మణ్యం, చిరంజీవి, చరణ్, శ్రీనివాసులు, మొదలైన వారు పాల్గొన్నారు.



# దోమల నివారణకు పటిష్టమైన చర్యలు

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పటిష్టమైన చర్యలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం ఆయన వీకర్ సెక్షన్ కాలనీ - 2 లో అబేట్ ద్రావణ పిచికారీని పరిశీలించారు. అంతకన్నాముందు బుధవారపేట వద్ద 6వ శానిటేషన్ డివిజన్ మస్టర్ తనిఖీ చేశారు. కే.సి. కెనాల్, దేవనగర్, ఇందిరమ్మ కట్ట, చెన్నమ్మ సర్కిల్, ఎల్కూర్ బంగ్లాస్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం సెట్కూర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగరంలో నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. లార్వా ఉత్పత్తి 39 మంది ప్రత్యేక సిబ్బంది, 10 యంత్రాలతో స్ప్రేయింగ్, ఫాగింగ్‌లను చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి వీధిలో ఉదయం పూట అబేట్ ద్రావణం పిచికారీ చేస్తున్నామని, ఈ ప్రక్రియ ప్రతి వీధిలో పది రోజులకు ఒకసారి జరుగుతుందన్నారు. మధ్యాహ్నం సాయంత్రం మలాథియాన్ ద్రావిణ ఫాగింగ్ రెండు వారాలకు ఒకసారి చేపట్టడం జరుగుతుందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సినియర్ ఎండమాలజిస్ట్ సత్యనారాయణ, సానిటరీ సూపర్వైజర్ రమేష్, ఇంస్పెక్టర్లు జిలానీ, ఫరూక్, అలీంబాష, తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల వైద్యుల సేవలు ప్రశంసనీయం: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి






**నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం**

**వైద్య రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**వైద్య వృత్తి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన డాక్టర్ రవి కృష్ణ**

**వైద్యుల దినోత్సవ పురస్కారాల ప్రదానం**

**వైద్యుల దినోత్సవ క్రీడా సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం**

నంద్యాల సిటీ బ్యూరో జూన్ 29 ( నంది పత్రిక ) ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా,గౌరవ అతిథిగా ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బి. సి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ తారకేశ్వర రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ సునీత,నీట్ పి.జి. పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించిన డాక్టర్ నెరవాటి గగన్ లకు ఎంపీ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యులు రోగి ప్రాణాలు కాపాడడానికి శాయ శక్తుల ప్రయత్నం చేస్తారని, వైద్యో నారాయణో హరి గా భారత సంస్కృతిలో చెప్పారన్నారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఐఎంఏ భవన నిర్మాణానికి వైద్యురాలిగా సహకారం అందజేస్తామన్నారు. రాష్ట్ర వైద్యుల రక్షణ చట్టం సవరించడం, కేంద్ర వైద్యుల రక్షణ చట్టం కోసం, ఏక గవాక్ష విధానంలో ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సరళీకృతం చేయడానికి, వైద్యులు, వైద్య సిబ్బందిపై కేసులు నమోదు చేసే సమయంలో పాటించవలసిన నిర్దిష్ట నిబంధనావళి రూపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ దేశంలో 1928లో ప్రారంభించబడిందని ఇప్పుడు 35 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 1750 బ్రాంచీలలో నాలుగు లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వృత్తి స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అని అన్నారు.దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 బ్రాంచ్ లలో ఇరవై మూడు వేల మంది ఐఎంఏ సభ్యులు అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎంపీ డాక్టర్ పై రెడ్డి శబరిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు,వైద్యుల కుటుంబ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడా, సంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ మధుసూదన రావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల శాఖ మహిళా విభాగ నాయకులు డాక్టర్ నర్మద ,డాక్టర్ నాగమణి, డాక్టర్ హరిత ,డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, డాక్టర్ ఆరిఫా బాను అధిక సంఖ్యలో వైద్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.




# ప్రజలకు సేవలు సులభంగా అందాలి

## ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 17 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక నాయకుడు పరిగెల మురళీకృష్ణ



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోడుమూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్నారని వారి కుటుంబ సభ్యులు కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన పరిగెల మురళీకృష్ణ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. అనంతరం వైద్యులను కలిసి బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన అన్ని వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని పరిగెల మురళీకృష్ణ హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న ఆయనను స్థానికులు అభినందించారు.

# సహకార్ సే సమృద్ధి కార్యక్రమం లో పాల్గొన్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దానమయ్య



కర్నూలు సిటీ నందిపత్రిక గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి యస్ ) ఆధ్వర్యంలో "సహకార్ సే సమృద్ధి" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బి. దానమయ్య , సీఈఓ శ్రీ శివకుమార్ రెడ్డి, సంఘం సిబ్బంది, రైతు సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా సంఘం కార్యాలయం మరియు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటిచెప్పారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం మరియు హరితాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా సంఘం సభ్యులు, రైతులు కలిసి మొక్కలు నాటడం, సంఘ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించడం మరియు "కోఆపరేటివ్ వీక్ సహకార్ సే సమృద్ధి " సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం విశేషంగా నిలిచాయి. "సహకారంతో సమృద్ధి హరితంతో భవిష్యత్తు" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం సమాజానికి అందిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అమరావతిని నాశనం చేసేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నాడు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూల్ సిటీ నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ పాలనలో అమరావతి ని భ్రష్టు పట్టించి అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను నానా ఇబ్బందులకు గురి చేయడమే ఎన్నో రకాల కేసులను వారిపై బనాయించి చివరికి ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పెట్టించిన మహానుభావుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి వ్యక్తి నేడు అమరావతి రైతులపై కపట ప్రేమ చూపేందుకు వారి అనుమనాలను అమరావతి రైతుల కోసం పంపడం వెనక కుట్ర దాగి ఉందని కూడా చైర్మన్ శెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు ఈరోజు వారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ ఇటీవల వైసిపి వారు అమరావతి రాజధాని సందర్శనకు వెళ్లిన సందర్భంగా వారితో పాటు రౌడీషీటర్లను వెనకేసుకొని వెళ్లడం వెనక వారు అమరావతి నగరంలో నిర్మితమవుతున్న భవనాలను కూల్చేందుకు రైతులను రెచ్చగొట్టేందుకు కుట్రలు పన్నారని అయితే అక్కడి రైతులు అని తరిమి కొట్టడం వల్ల వారి పాచిక పారలేదని తెలియజేశారు. మహిళలను అగౌరవపరిచే అంబటి ఆంబోతు కులాలను రెచ్చగొట్టే పేర్ని గాని, రౌడీ షీటర్ లను వెనకేసుకుని వచ్చే అవినాష్ వంటి వారి వెనుక రౌడీ మూకలను తీసుకొని వెళ్ళారంటే వారికి నిజంగా రైతులపై ప్రేమతో కాదని గతంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడులు చేసిన రౌడీషీటర్లనే ఈ కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు జగన్ సూచన మేరకే వారు అమరావతికి వెళ్లారని అయితే అక్కడ వారి చర్యలను ప్రతికండించిన పోలీస్ అధికారులపై కూడా అంబటి రాంబాబు పోలీసు ఉన్నతాధికారి చొక్కా పట్టుకొని లాగడం అంటే వారి అహంకారం ఎలాంటిదో అర్థమవుతుందని తెలియజేశారు. పోలీస్ అధికారులు కూడా ఇలాంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరొకరు ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడకుండా ఉండేలా కఠినంగా వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయవలసిందిగా తెలియ చేయుచున్నాము. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక క్రిమినల్ అని అలాంటి క్రిమినల్ కింద పనిచేసేవారు అంతకంటే క్రిమినల్స్ గా ఉంటేనే వారికి మనగడ కొనసాగుతుందని అందుకోసమే వారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని గతంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసినటువంటి కొంతమంది రౌడీ మూకాలను కూడా నిన్న వెంటనే వచ్చి రైతులపై దాడికి ఉచి కొలిపారని ఇది వైసిపి నైజం అని ఈ విషయంలో అమరావతి రాజధాని రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే పోలీసు వారు కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు జగన్లాంటి వ్యక్తి ఇలాంటి కుట్రలు చేయడంలో సిద్ధహస్తుడని ప్రభుత్వం పరంగా తగిన విధంగా బుద్ధి చెప్పాలని సూచించారు.

# పన్నులు చెల్లించి వడ్డీ నుండి విముక్తి పొందండి

## వడ్డీ లేకుండా పన్ను చెల్లింపునకు జూన్ 30తో ముగియనున్న గడువు

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూల్ సిటీ నందిపత్రిక మొదటి అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను జూన్ 30లోపు చెల్లించి వడ్డీ భారం నుండి విముక్తి పొందాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. జూన్ 30తో మొదటి అర్ధ సంవత్సరం ముగియనున్నందున, ఇంకా బకాయిలు ఉన్న పన్ను చెల్లింపుదారులు మంగళవారం లోపు తమ బకాయిలను పూర్తిగా చెల్లించాలని సూచించారు. గడువు అనంతరం నిబంధనల ప్రకారం వడ్డీ విధించబడుతుందని తెలిపారు.

# దాత సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ.



బేతంచెర్ల జూన్ 29 ( నందిపత్రిక ). బేతంచెర్ల శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి) నందు ఆర్.సుధాకర్ రెడ్డి (బిజినే వేముల గ్రామం కోవెలకుంట్ల మండలం) వారి సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం సోమవారంనాడు నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధు సుధాకర్ రెడ్డి, వన్నూర్ సాహెబ్,కేశల్ నాయుడు, కమల్ భాష,మద్దయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కుందూలో శవమైతేలిన నాగచరణ్

**ఓ అవ్వ నిర్లక్ష్యం.. అజాగ్రత్త కారణంగా ఓ నిండు ప్రాణం బలి అయిపోయింది.**

**ఓ కన్నతల్లికి కడుపుకోతను మిగిల్చింది.**

బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 29: బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకనూరు గ్రామానికి చెందిన నాగచరణ్ (9) మృతి సంచలనంగా మారింది. ఆ దివారం కనపడకుండా పోయిన నాగచరణ్ అదే రోజు రాత్రి కుందూనదిలో శవమై కనిపించాడు. ఆదివారం అవ్వ సుబ్బమ్మ కుందూనదిలో బట్టలు ఉతికేందుకు వెళ్ళగా కూడా నాగచరణ్ వెళ్ళాడు. ఆ సమయంలో కుందూనదిలో దిగిన నాగచరణ్ తర్వాత గల్లంతయి పోయాడు. బట్టలు ఉతుకుతున్న అవ్వ ఈ విషయాన్ని గుర్తించ లేదు. ఆ పరిసర ప్రాంతాల్లో నాగ చరణ్ ఆచూకీ గురించి వెతికినప్పటికీ కనబడలేదు. ప్రమాదవశాత్తు కుందూ నదిలో పడిపోయి ఉంటాడని గమనించిన సుబ్బమ్మ భయపడి పోయింది. తర్వాత నాగచైరన్ ఆచూకీకై వారి కుటుంబ సభ్యులందరూ చుట్టుపక్కల గ్రామాల అంతా గాలింపులు నిర్వహించారు. నాగ చరణ్ ఆచూకీ తెలియకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయం నంద్యాల అడిషనల్ జిల్లా ఎస్పీ జావలళి దృష్టికి రావడంతో నాగ చరణ్ ఆచూకీ విషయంలో ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశాలు జారీ చేశారు. దీనితో నంద్యాల త్రీ టౌన్ సిఐ వేణుగోపాల్ బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. ఎస్ఐ జగన్మోహన్ తో కలిసి ప్రధాన కూడళ్ళ లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. నాగ చరణ్ ఆచూకీ తెలియకపోవడంతో గ్రామంలో ఆందోళనకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దశలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో సంచరించారని, వారి నాగచరణ్ ను ఎత్తుకుపోయి ఉంటారని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చరణ్ అవ్వ సుబ్బమ్మను విచారించారు. నాగ చరణ్ ప్రమాదవశాత్తు కుందు నదిలో పడిపోయాడని ఈ విషయం తమ వాళ్లకు తెలిస్తే తనను ఎక్కడ కొడతారు నన్న భయంతో తాను ఈ విషయాన్ని చెప్పలేదని సుబ్బమ్మ పోలీసులకు తెలిపినట్లుగా తెలుస్తోంది. ఆదివారం సాయంత్రం నుండి సిఐ వేణుగోపాల్, ఎస్సై జగన్మోహన్, ఏఎస్ఐ అక్బర్, పోలీసులు కుందూనది ప్రాంతమంతా గాలించారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో నాగ చరణ్ గ్రామానికి సమీపంలో ఉన్న వంతెన వద్ద శవమై కనిపించాడు. రాత్రికి రాత్రి నాగచరన్ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తమై నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒక్కగానొక్కకొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు ఈశ్వరమ్మ నాగార్జున బోరున విలపించారు. అవ్వ నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైపోయింది. నాగ చరణ్ ఓ ప్రైవేట్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతూ ఉన్నాడని తెలుస్తోంది. పాఠశాల సెలవు దినాలలో ఇంటిపట్టున ఉన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించకపోతే ఇలాంటి సంఘటనలే జరుగుతాయి అన్న దానికి నిదర్శనం నాగచరణ్ మృతి ఇందుకు సాక్ష్యంగా నిలుస్తూ ఉంది. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకుని అయినా పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఘనంగా ధాన్యలక్ష్మి ఉత్సవం

## ఆదర్శగ్రామం పాండురంగాపురం లో



నంద్యాల సిటీ బ్యూరో జూన్ 29 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లా పాండురంగాపురంలోని శ్రీ పాండురంగస్వామి దేవస్థానంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా 'ధాన్యలక్ష్మి ఉత్సవం'ను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (నంద్యాల), శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రామనామ జపంతో ప్రారంభమైన ఈ ఉత్సవంలో రైతు మహిళలను ధాన్యలక్ష్ములుగా భావించి పసుపు, కుంకుమలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పంటలు సస్యశ్యామలంగా పండాలని ఆకాంక్షిస్తూ రైతులకు గుప్పెడు వడ్లను ప్రసాదంగా పంపిణీ చేశారు. ప్రసాదంగా అందించిన ధాన్యాన్ని రైతులు విత్తనాల్లో కలిపి చల్లుకోవడం ద్వారా పంటతో పాటు ధర్మం, ప్రేమ, సిరిసంపదలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసులు భారతీయ వ్యవసాయ సంప్రదాయాలు, రైతు సంస్కృతిని పరిరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. రైతు కుటుంబాల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డి, పాండురంగాపురం గ్రామ పెద్దలు ఎర్రబోతుల పురుషోత్తం రెడ్డి, కొండా మోహన్ రెడ్డి, కొమ్ము శివనాగిరెడ్డి, గాలి బసిరెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి, రైతులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాకు ఆదర్శంగా ఆదర్శ పాఠశాల కళాశాల.

## 10 వ తరగతి టాపర్స్‌కు ఘన సన్మానం.

**రుద్రవరం ప్రతినిధి జూన్ 29 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ (ఏపీ ఎమ్మెస్ )రుద్రవరంలో 2026 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ "10వ తరగతి టాపర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమం" సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల విజయానికి కీలకంగా నిలిచిన తల్లిదండ్రుల పాత్రను గుర్తిస్తూ, వారిని ప్రత్యేకంగా వేదికపై ఆహ్వానించి సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 10 వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

మొదటి బహుమతి రూ. 3,000 బి. గౌరీ

రెండవ బహుమతి రూ. 2,000 తనుష్క

మూడవ బహుమతి రూ. 1,000 శృతి

ఈ నగదు బహుమతులను విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన దేవగుడి నజీర్ హుస్సేన్ స్పాన్సర్ చేయడం పట్ల పాఠశాల కుటుంబం తరఫున ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, "విజయం ఒక్కరోజులో సాధించేది కాదు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల నిరంతర సహకారం సమన్వయమైనప్పుడే ఇలాంటి విశిష్ట ఫలితాలు సాధ్యమవుతాయి. నేటి విజేతలు రేపటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఈ సన్మానం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తినిచ్చి, మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహిస్తుంది" అని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతులతో ప్రోత్సహించిన ఎం.డి. నజీర్ కిఅలాగే పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమం ముగింపులో విజేతలకు ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. స్కూల్ చైర్మన్ ప్రసాద్,వైస్ చైర్మన్ లక్ష్మీ,యువ నాయకుడు యువరాజు, గ్రామ పెద్దలు కలిసి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అంటే వారి భవిష్యత్తును నిర్మించడం.

ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, మరిన్ని విజయాల వైపు నడిపిస్తాయి అని వైస్ ప్రిన్సిపాల్ రజనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసాపుర క్షేత్రం అత్యంత మహిమాన్వితం: లక్ష్మీపతి స్వామీజీ



**రుద్రవరం ప్రతినిధి జూన్ 29 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం లో గల శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సోమవారం ఉడిపికి చెందిన లక్ష్మీపతి స్వామీజీ (ట్యాటూ స్వామి) సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా అనేక పుణ్యక్షేత్రాలను దర్శించిన తనకు, వాసాపురంలోని శ్రీ మానస లింగేశ్వర స్వామిని తాకగానే దివ్య అనుభూతి కలిగిందని, ఈ క్షేత్రం ఎంతో మహిమాన్విత శక్తులతో వెలుగొందుతోందని స్వామీజీ పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నంతనే పరవశించి కన్నీటి పర్యంతమైన ఆయన, భక్తులకు సనాతన ధర్మంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యకులు ఎల్.వి. రంగనాయకులు, అర్చకులు వారణాసి గోపి శర్మ, శివ స్వామి, కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి గృహ ప్రవేశం,పుట్టినరోజు వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.

### ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే లు గౌరు చరితారెడ్డి,బుడ్డా రాజశేఖరరెడ్డి.



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 29 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సమీపంలో గల పార్క్ వద్ద ప్రముఖ న్యాయవాది , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి నూతనంగా నిర్మించుకున్న గృహంలోకి సోమవారం శాస్త్రోక్తంగా గృహప్రవేశం చేశారు. ఈ శుభకార్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి ప్రవేశించిన తులసిరెడ్డి దంపతులకు మంత్రి ఫరూక్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కొత్త గృహం వారికి సుఖసంతోషాలను, సిరిసంపదలను ప్రసాదించాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే లు గౌరుచరితారెడ్డి,బుడ్డా రాజశేఖర్ రెడ్డి,భూమా జగత్ విఖ్యాత రెడ్డి,ఇరిగేల రామ్ పుల్లా రెడ్డి,ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి,మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు జడ్జి లు,న్యాయవాదులు పలువురు రాజకీయ ప్రముఖులు, న్యాయవాదులు, మార్క్ ఫెడ్ ప్రతినిధులు, సన్నిహితులు ,రెవెన్యూ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొని తులసిరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశంతో పాటు ఈ రోజు తులసిరెడ్డి పుట్టినరోజు కావడంతో పలువురు అభినందనలు తెలిపారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.

### కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీకర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని …**

1) నరసరావుపేట ఆర్మీ అకాడమీలో శిక్షణ పొందుతున్నా ఇద్దరు కుమారులకు పరిచయమైన తిరుమలేశు, మాలవతి కిషోర్‌లు రైల్వే శాఖలో ఆర్‌పీఎఫ్ , గ్రూప్–డి, గ్రూప్–సి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చి రూ. 36 లక్షలు తీసుకుని మోసం చేశారని పత్తికొండ మండలం , హోసూరు గ్రామానికి చెందిన శివారెడ్డి ఫిర్యాదు చేశారు.

2) ఓర్వకల్లు మండలం , పూడిచెర్ల గ్రామం సమీపంలోని 3 ఎకరాల 15 సెంట్ల భూమిని అమ్ముతామని నమ్మించి , డబ్బులు తీసుకుని మోసం చేసిన ఒక మహిళ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, పసుపుల గ్రామానికి చెందిన మహబూబ్ బాషా ఫిర్యాదు చేశారు.

3) వైద్యం నిమిత్తం కర్నూలు కు వచ్చాము. డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్ళేటప్పుడు కర్నూలు లో ఉన్న తమ కుమారుడు, కోడలు కలిసి ఇంటికి పిలిచారు. 10 రోజుల తర్వాత తమ స్వగ్రామానికి వెళ్ళేటప్పుడు మూడు తులాల బంగారు గొలుసు తీసుకున్నారని మార్కాపురం జిల్లా ,రాచర్ల మండలం , జె.పి చెరువు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి, రంగయ్య దంపతులు ఫిర్యాదు చేశారు.

4) తన మరిది కుమారులు తమ ఫ్లాట్‌ను , ఇళ్ళును ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ, ఇంటిని విక్రయించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు మండలం, పంచలింగాల గ్రామానికి చెందిన లలితమ్మ ఫిర్యాదు చేశారు.

5) తన చిన్న కుమారుడికి విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 50 వేలు తీసుకుని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు కొత్తపేటకు చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు.

6) కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ దిక్కరించి పొలంలోకి వచ్చి కంది పంటను నాశనం చేశారని పొలం ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని హొళగుంద మండలం, పెద్దగోనేలు గ్రామానికి చెందిన ప్రేమవర్ధిని రెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, ఇస్మాయిల్ , మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

## కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని కలిసిన గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ సభ్యులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ని కలిసిన గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కు నూతనంగా ఎంపికైన కర్నూలు జిల్లా శాఖ సభ్యులు సోమవారం అడిషనల్ డీఎంఈ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా . కె.చిట్టి నరసమ్మ ని గౌరవ సూచకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నూతన కమిటీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిడిఏ ప్రెసిడెంట్ డా. వై రమణ, వైస్ ప్రెసిడెంట్ డా. రాజేష్,డా. సృజన్ జెహ్నా, జనరల్ కౌన్సిల్ సబ్యులు డా. చక్రవర్తి,డా. సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ సలీం బాషా, ఎగ్జిక్యూటివ్ నెంబర్ డాక్టర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తి చేయాలి

### డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువు జూలై 14 కంటే ముందుగానే పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం రోజా వీధి, ప్రకాష్‌నగర్ ప్రాంతాలకు చెందిన 2, 3, 4, 5, 6, 7 పోలింగ్ కేంద్రాల ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను రోజా స్ట్రీట్‌లోని 123వ సచివాలయంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) డిజిటలైజేషన్‌ను పక్కాగా నిర్వహిస్తూ, ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్లు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, 2002 సంవత్సరంలో ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మ, జేజినాన్నలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో నమోదై ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరునియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు రూ. 4,12,644/- అక్షరాల నాలుగు లక్షల పన్నెండు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చెక్కులను అందజేశారు చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి డి.విష్ణువర్ధన్ రెడ్డి కి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ధన్యవాదాలు తెలిపారు.

**లబ్ధిదారుల పేర్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలు**

1.బోయ లక్ష్మీదేవి ₹25,000/- 2.హరిజన చంద్ర ₹53,844/- 3.ా ముంతాజ్ ₹24,001/- 4.పింజరి హుసేన్ బాషా ₹50,016/- 5.ముజామిల్ ₹35,332/- 6.చిన్న మాదన్న ₹73,341/- 7.అబ్దుల్ హమీద్ ₹36,992/- 8.కృష్ణమూర్తి -₹47,200/-

9.సయ్యద్ జామలుద్దీన్ -25,900/- 10.షేక్ షేక్షావలి -₹41,018 వీరందరికీ చెక్కులను అందజేయడం జరిగింది

## ఆపిసర్ కాన్సవే 2026 క్విజ్ పోటీలో కెఎంసీ గైనిక్ పీజీ లు ఫస్ట్, సెకండ్ స్థానాలు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** గుంటూరు మెడికల్ కాలేజీలో 27/06/2026 న నిర్వహించిన ఆపిసర్ కాన్సవే ఏపీఐఎస్ఏఆర్ కాంక్లేవ్ ( ఏపీ ఇండియన్ సొసైటీ ఫర్ అసిస్టెడ్ రేప్రడక్షన్ ఏపీ ఇండియన్ సొసైటీ ఫర్ అసిస్టెడ్ రిప్రొడక్షన్ - 2026)లో జరిగిన క్విజ్ పోటీలలో కర్నూల్ మెడికల్ కళాశాల గైనిక్ విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్లు విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీలలో మొదటి రౌండ్ యందు ఆన్ లైన్ పోటీలో విజయం సాధించి ఫైనల్ రౌండ్ కు ఎంపిక అయ్యారు. ఫైనల్ రౌండ్ లో కూడా ప్రథమ, ద్వితీయ స్థాయి ప్రైజులు కైవసం చేసుకోవడం పట్ల గైనిక్ విభాగపు పీజీ లను, హెచ్ఓడిని, అధ్యాపక బృందాన్ని అడిషనల్ డీఎంఈ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మెడికల్ కాలేజ్ ల నుంచి గైనిక్ పీజీ విద్యార్థులు పాల్గొనగా కర్నూల్ మెడికల్ కాలేజీ నుంచి డా. సాయి మీనాక్షి, డా. పి. జయలక్ష్మి, డా. బి. సుధారాణి, డా. ఎన్ బి సుప్రజ లు ఫైనల్ కి అర్హత సాధించగా వీరిలో ప్రథమ బహుమతి టీమ్ ఏ – డా. సాయి మీనాక్షి టీమ్, ద్వితీయ బహుమతి టీమ్ డి. – డా. ఎన్. బి. సుప్రజ & టీమ్ లు బహుమతులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా క్లినిక్ విభాగపు రైతులు ప్రిన్సిపల్ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగాదిపతి డా. జి.ఎస్. స్నిగ్ధ , ప్రొఫెసర్లు డా. కె. శ్రీలత , డా. డి. పద్మజ , డా. బి. వరలక్ష్మి , అసోసియేట్ ప్రొఫెసర్లు డా. ఎ. సుధారాణి , డా. ఎం. ఉమాదేవి, డా. టి. కుముద తదితరులు పాల్గొన్నారు..

## ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి జగన్నాథం

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు ఆధ్వర్యంలో పెద్దటేకూరు గ్రామం లో ఘనంగా ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం హాజరై ఎద్దులకు పూజ చేసి అనంతరం పొలం దున్ని ఏరువాక పౌర్ణమి: వ్యవసాయ పండుగ శుభాకాంక్షలు రైతులందరికీ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి (దీనిని 'ఏరువాక పున్నమి' అని కూడా అంటారు) తెలుగు రైతాంగానికి అత్యంత ముఖ్యమైన మరియు శుభప్రదమైన పండుగ. జ్యేష్ఠ మాసపు పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. ఇది ప్రధానంగా వర్షాకాల ప్రారంభానికి, వ్యవసాయ పనుల ఆరంభానికి సూచికగా నిలుస్తుంది.

**పండుగ విశిష్టత**వ్యవసాయ ఆరంభం: రైతులు తమ పొలాలను దున్నడానికి సిద్ధమయ్యే రోజు ఇది. "ఏరువాక" అంటేనే నాగలితో పొలాన్ని దున్నడం మొదలుపెట్టడం అని అర్థం. ప్రకృతి ఆరాధన: ప్రకృతిని, భూమాతను, పశువులను పూజించి, మంచి పంటలు పండాలని వేడుకుంటారు. తెలుగు సంస్కృతి: ఇది మన పల్లెటూరి సంస్కృతికి ప్రతిబింబం. వానాకాలం రాకను ఆహ్వానిస్తూ రైతులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. అని ఆయన అన్నారు. ఇలాంటి పండగలు కనుగొరుగైపోతున్నాయి అందుకు కారణము ఈ ప్రభుత్వాల వైఫల్యం అని ఆయన అన్నారు. రైతుల కౌలు రైతులు రైతాంగ సమస్యల పరిష్కార కొరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాదిరిగా మన రాష్ట్రంలోనూ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని ప్రతి రైతుకు, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, అన్నదాత సుఖీభవ 20వేల నుండి 50 వేల రూపాయలకు పెంచి ఇవ్వాలని, కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయాలని , స్వామినాథ సిఫారసు మేరకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్లతో ఈనెల 30వ తేదీన చలో విజయవాడ



కార్యక్రమం నిర్వహిస్తున్నామని దాన్ని జయప్రదం చేయాలని రూ ఈ సందర్భంగా రైతులందరికీ పిలుపునిచ్చారు వారు. ఈ కార్యక్రమంలో రైతు సీనియర్ నాయకులు పుల్లన్న, గ్రామ కార్యదర్శి బోయసంకులు,కే మద్దయ్య, కురువ శేఖర్ , మౌలాలి, ఆంజనేయ, పెద్దయ్య తదిత రైతులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా టీడీపీ పార్టీ

### రూ. 5 లక్షల ప్రమాద భీమా పరిహారం అందజేసిన మంత్రి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 29 ( నంది పత్రిక )** నంద్యాల 29 వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ నూర్జహాన్, నూనెపల్లె ఆయిల్ మిల్ సమీపంలో జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి విదితమే. దివంగత నూర్జహాన్ గారికి టిడిపి పార్టీ సభ్యత్వం ఉండటంతో, వారి కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని నంద్యాలలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి ఫరూక్ వెంటనే స్పందించి, అవసరమైన పత్రాలను సేకరించి, యుద్ధ ప్రాతిపదికన మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయానికి పంపించారు . టీడీపీ పార్టీ అధిష్టానం ఈ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించి, తక్షణమే రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) ప్రమాద భీమా పరిహారాన్ని మంజూరు చేసింది. ఈ ప్రమాద బీమా పరిహారాన్ని నంద్యాలలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు మంత్రి ఎన్ఎండి ఫరూక్ షేక్ నూర్జహాన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ ఎల్లప్పుడూ తన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని మంత్రి ఫరూక్ తెలియజేశారు.

# బేతంచెర్ల నగర పంచాయితీ కౌన్సిల్ సమావేశం



**బేతంచెర్ల జూన్ 29 ( నంది పత్రిక ).** బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు నగర పంచాయితీ చైర్మన్ సి.హెచ్.చలం రెడ్డి అధ్యక్షతనబేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది.ఈ సమావేశంలో నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డులకు సంబంధించిన సమస్యలపై కౌన్సిల్ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.నగర పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు మరియు వీధి దీపాల సమస్యలనుచర్చించారు. ఈ క్రమంలో సమస్యలనన్నింటినీ పరిష్కరిస్తామని కమిషనర్ డి.హరి ప్రసాద్ వార్డు కౌన్సిల్‌కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తా: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

### రాష్ట్రస్థాయి బాక్సింగ్ విజేతలకు ఆత్మకూరులో ఘన సన్మానం.



**ఆత్మకూరు, జూన్ 29 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గంలోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు మరియు వారి ఎదుగుదలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.ఇటీవలే విజయనగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, మెడల్స్ సాధించిన విద్యార్థులను సోమవారం ఆత్మకూరులోని టీడీపీ కార్యాలయంలో ఆయన ఘనంగా అభినందించి, సత్కరించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఆత్మకూరు స్టేడియంలో వివిధ క్రీడల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల వసతులు, సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా అహర్నిశలు శ్రమించాలని, కష్టపడి ఆడి పుట్టిన ఊరికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.కోచ్, క్లబ్ చైర్మన్‌లకు అభినందనలుక్రీడాకారులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాను, విద్యార్థులకు బాక్సింగ్‌లో అత్యుత్తమ శిక్షణ ఇస్తున్న కోచ్ ఉపేంద్రను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి వల్లే విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించగలిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు. విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# నలిగిపోయిన ద్విచక్ర వాహనాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 29 :** ఒక్కోసారి ఊహించని విధంగా విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటూ ఉంటాయి. బండి ఆత్మకూరు బస్టాండులో సోమవారం ఓ విచిత్రమైన సంఘటన జరిగింది. ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఓ రైతు తన ట్రాక్టర్లో బస్టాండ్ లో ఎరువుల బస్తాలు వేసుకొని వేస్తూ ఉండగా ట్రాక్టర్ ఇంజిన్ వేడెక్కిపోయింది. ఇంజన్ బోనెట్లో నీళ్ల కోసం అని పక్కకు వెల్లిన రైతు ట్రాక్టర్ను గేర్ లో ఉంచి ఆపు చేశాడు. నీళ్లు తీసుకొని వచ్చి బోనేట్లో నీళ్లు పోస్తుండగా, ఒకసారి గా ట్రాక్టర్ ఇంజన్ ఆన్ అయి ముందుకు దూసుకొని వెళ్ళింది. అక్కడే ఆగి ఉన్న రెండు మూడు సైకిళ్ల వైపు దూసుకుని వెళ్ళింది. దీంతో రెండు ద్విచక్ర వాహనాలు ట్రాక్టర్ కింద పడి నలిగిపోయాయి. ఈ విషయాన్ని గుర్తించిన వాహనదారులు ట్రాక్టర్ యజమానిని నిలదీశారు. జరిగిన తప్పిదాన్ని ఆ రైతు అంగీకరిస్తూ, పాడైపోయిన రెండు వాహనాలను తానే బాగు చేస్తానని ముందుకు వచ్చారు.

# నంద్యాల ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు





**రైతులు మెరుగైన దిగుబడిపై దృష్టి సారించాలి**

**భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులను వాడాలి**

**రైతులందరూ వర్షాభావ పరిస్థితులను బట్టి పంటలు వేయాలి**

**నంద్యాల బ్యూరో, జూన్29(నంది పత్రిక):-** నంద్యాల కలెక్టరేట్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. సోమవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల శ్రీ నున్నా వెంకటేశ్వర్లు మరియు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జయ లక్ష్మి గార్ల ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో న్యాయ శాఖ మంత్రి వర్యులు ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు నాగలి పట్టి దుక్కి దున్ని రైతులతో మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఈ ఖరీఫ్ సీజన్ రైతులకు సిరిసంపదలను అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వపరంగా రైతులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. వర్షాలు బాగా పడి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు ఈ సంవత్సరం ఎలినో ప్రభావం ఉండడం వలన ప్రత్యాన్మాయ పంటలు వేసుకోవాలని నీటి ఎద్దడిని తట్టుకునే పంటలు వేసుకోవాలని సూచించారు అదేవిధంగా ఎల్ నినో ప్రభావం ప్రత్యాన్మాయ పంటలు వేసుకునేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి ఏరువాక పౌర్ణమి సందర్భంగా పూజలో పాల్గొని ఈ సంవత్సరం రైతులు అధిక దిగుబడి మరియు ఆదాయం పొందేలా ప్రార్థించారు అదేవిధంగా వరి వేసే రైతులు ఏలినో ప్రభావం ఉన్నందున ఆరుతల పంటలు వేసుకోవాల్సిందిగా మరియు అంతర పంటలు సాగు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా మాట్లాడుతూ తొలకరి వర్షాలు పడిన వెంటనే 25 నుంచి 30 రకాల విత్తనాలు గల పీఎం డిఎస్ కిట్లను పొలాల్లో చల్లుకొని 45 రోజుల తర్వాత దుక్కి చేసుకోవడం ద్వారా నేలలో భూసారం పెరుగుతుందని తెలియజేశారు. ఈ సంవత్సరం జిల్లా రైతులందరూ వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పంటలు వేసుకోవాలని మరియు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులను వాడాలన్నారు, ఈ సంవత్సరం నుండి యూరియా మరియు డిఏపి ఏపీఏ ఐ ఎం ఎస్ అప్లికేషన్ ద్వారా సరఫరా చేయబడుతుందని వాటి ద్వారా రైతు కు వారి పంటకు ఎంత అవసరమో అంతే సరఫరా చేయబడుతుందని తెలియజేసారు. యూరియా అధికంగా వాడడం ద్వారా నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, అవసరం మేరకే యూరియా మరియు డిఏపి ఎరువులను వాడాలని తెలిపారు. వాటికి ప్రత్యాన్మాయంగా పిల్లి పెసర మరియు జీలుగ వంటి పచ్చి రొట్టె ఎరువులను వేయడం ద్వారా భూమిలో కర్బన శాతాన్ని పెంచి భూసారాన్ని పెంచుతాయని, యూరియా డిఏపి స్థానంలో కాంప్లెక్స్ ఎరువులు వాడాలని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించాలని తద్వారా నేల ఆరోగ్యం కాపాడాలని రైతులకు సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఒకే పంట కాకుండా మూడు నుంచి ఐదు పంటలు వేసుకోవాలని తద్వారా రైతు నష్టపోకుండా ఉండగలడని తెలియజేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మనిషి ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ హరి బాబు, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జయ లక్ష్మి, మార్కుఫెడ్ మేనేజర్ హరినాథ్ రెడ్డి,మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, తులసి రెడ్డి, ఎఫ్ ఏ సీ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.



# ఏరువాక పౌర్ణమి ఉత్సవం



**బనగానపల్లె జూన్ 29నందిపత్రిక** బనగానపల్లి మండలం పలుకూరు గ్రామం శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం ఏరువాకా పౌర్ణమి ఉత్సవాన్ని నిర్వహించారు.ఆనవాయితీ ప్రకారము గ్రామంలోని కలిశా జలాలతో నందీశ్వరుడు గ్రామంలోని పెద్దమ్మ బొడ్రాయి పూజలు చేసి శివాలయం ప్రదక్షిణ చేసి నందీశ్వరునకు పంచామృతాభిషేకం జరిగినది మొలకల పౌర్ణమి అని కూడా అంటారు ఈ పౌర్ణమి బత్తాదుడు కార్యక్రమంలో పాల్గొని ఆ జలాలు వ్యవసాయం సంబంధించిన పొలములో చల్లుకొందురు ఈ కార్యక్రమంలో తరిగోపుల వెంకటస్వామి రెడ్డి మంజునాథ రెడ్డి జిల్లెల్ల రామలక్ష్మ అర్చకుడు భాస్కర్ ఏ పాల్గొన్నారు

# ప్రజా అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా సత్వరమే పరిష్కరించాలి

### పీజీఆర్ఎస్‌లో 304 ప్రజా దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూన్ 29(నంది పత్రిక):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలకు పరిష్కారం అందించాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించినప్పటికీ తిరిగి రీఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖలు నాణ్యమైన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికకు సంబంధించిన అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి తగిన ఎండార్స్‌మెంట్‌తో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా 148 అర్జీల స్వీకరణ**

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు మరింత చేరువగా సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశాన్ని ఈ క్లినిక్‌లు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 148 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 4, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఏ భూములకు సంబంధించినవి 10, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 34, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 59, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 32, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 6 దరఖాస్తులు ఉన్నట్లు వివరించారు.

**పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని ముఖ్య అర్జీలు**

1)బండి ఆత్మకూరు మండలం: భాస్కర్ రావు తన సర్వే నంబర్ 277/2ఏ లో 1.30 విస్తీర్ణంగాల భూమిలో 0.9 సెంట్లు తక్కువగా ఉన్నది సర్వేయర్ ద్వారా కొలతలు వేసి ఇప్పించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2) ఆత్మకూరు మండలం: బిజీ వసుంధర, ఆత్మకూరు మండలం 1105 సర్వే నంబర్లు గల విస్తీర్ణం గల 2.3 ఎకరాల నా భూమిని అక్రమంగా ఆక్రమించి డబల్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. కావున నాయదు దయవుంచి 1105 సర్వే నంబర్ భూమిని సర్వే చేయించి నాకు రావాల్సిన 2.30 ఎకరాల భూమిని విచారించి, సర్వే చేయించి ఆన్లైన్ అడంగల్ లో నమోదు చేయగలరని కలెక్టర్‌ను కోరారు. 3) పాణ్యం మండలం చెందిన మాయకోటి మహేష్ 60 సంవత్సరాల నుండి పాణ్యం గ్రామపచాయతీలోని సర్వే నంబర్ 1367,1371 లలో నా పొలమును సాగు చేసుకుంటూ ఉండగా మా పొలం పక్కన యజమానులు భూమి కొలతలు సర్వే చేయించి నిబంధనలకు విరుద్ధంగా మా పొలమును ఆక్రమించుకున్నారు, అధికారులు స్పందించి పొలం సరిహద్దులు ఉన్న రైతులకు నోటీసు ద్వారా తెలియజేసి కొలతలు వేసి న్యాయం చేయగలరని కోరుతూ కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.



# కర్నూలు తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ స్థాయి సమావేశం

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షతన కర్నూలు పార్లమెంట్ స్థాయి కమిటీ సమావేశం ఈ రోజు తేది 29.06.2026న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు నిర్వహించబడినది. ఈ సమావేశం నందు ప్రధానంగ రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం విజయాలపై మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై చర్చించడం జరిగింది. సమావేశమునకు నియోజకవర్గం ఇంచార్జీలు కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాఘవేంద్ర రెడ్డి (మంత్రలాయం), జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్ర శేఖర్, బి.పి.బసవరాజు, కె.రంగన్న, జి.అశోక్ యాదవ్, అధికార ప్రతినిధులు బోయ మధు సుధన్ నాయుడు, వెంకటా క్రిష్ణ నాయుడు, బందె నవాజ్, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ జకియా అక్సారి, కె.అక్షయ కుమారి, అబ్దుల్ సుభాన్, కార్యదర్శులు పి.సుభాన్ బీ, జిక్రియ బాష, గడ్డం హేమావతి, సంగిపోగుల వీరేష్, మీడియా కోఆర్డినేటర్ ఈ.మల్లికార్జున గౌడ్, కార్యాలయ కార్యదర్శి వి.రాజశేఖర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్ సిబ్బంది మధ్య వివాదం

# పోలీసుల రంగ ప్రవేశం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 29:** బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డెస్కు ల విషయంపై కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ విషయంపై ప్రిన్సిపాల్ వెంకటనారాయణ పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్వాపరాలురా ఈ విధంగా ఉన్నాయి. 2018 - 19 సంవత్సరంలో అప్పటి ప్రిన్సిపల్ గా ఉన్న సుంకన్న కళాశాలలోని ప్రయోగశాలలో డెస్కులను ఏర్పాటు చేసేందుకు నంద్యాలకు చెందిన రమేష్ అనే వ్యక్తికి అప్పగించారు. ఇందుకు సంబంధించి డెస్కులను ఏర్పాటు చేసేందుకు రమేష్ తో ఒప్పందం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ సుంకన్న అనుకోని విధంగా కర్నూల్ టౌన్ కళాశాలకు బదిలీ అయ్యారు. కళాశాలలో ఇనుప డెస్కులను తయారుచేసిన రమేషు అనే కాంట్రాక్టర్కు డబ్బు చెల్లించలేదు. అప్పటినుండి డబ్బు కోసం కాంట్రాక్టర్ రమేష్ కళాశాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఉన్నాడు. 15 రోజుల క్రితం రమేష్ ని పిలిపించిన లెక్చరర్లు రఘునాథరెడ్డి 10000 పదవీ విరమణ చేసిన లెక్చరర్ రామసుబ్బారెడ్డి 3000, మరో లెక్చరర్ ప్రసాదు 2000 రూపాయలను కాంట్రాక్టర్ కి ఇచ్చారు. మిగతా సొమ్మును సెప్టెంబర్లో నెలలో ఇస్తామని లెక్చరర్లు ఒప్పందం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. గతంలో కళాశాలలో పనిచేసిన సుంకన్న ఇటీవల ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. గతంలో బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలకు తయారుచేసిన ఇనుపటేబుల్ లకు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. వాటిలో నాలుగు ఇనుప టేబుల్ లను తనకు పంపిస్తే వాటికి సంబంధించిన డబ్బును తాను చెల్లిస్తానని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంపై బండి ఆత్మకూరు కళాశాల లెక్చరర్ ప్రసాదు ఓ ఆటోను పిలిపించి టేబుల్ లను ఆటోలో తరలించే ప్రయత్నం చేస్తుండగా ప్రిన్సిపాల్ వెంకట్ నారాయణ ఆటో వద్దకు చేరుకున్నారు. టేబుల్ లను తీసుకువెళ్లేందుకు ప్రిన్సిపాల్ అభ్యంతరం చెపుతూ, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు టేబుల్లను తీసుకొని వెళ్తున్నారని ప్రిన్సిపాల్ వెంకటనారాయణ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఇరువురు పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. ఈ విషయాన్ని ఎస్ఐ దగ్గరకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. అయితే టేబుల్ లను తీసుకొని వెళ్లేందుకు ఈ ఏడాది మార్చి 25వ తేదీన ఓ అంగీకార పత్రం రాసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇందుకు కమిటీ సభ్యులైన లెక్చరర్లు సుకుమార్ చంద్రపాల్ రామ్ సుబ్బారెడ్డి ప్రసాదు, సాక్షులుగా, కమిటీ చైర్మన్గా ప్రిన్సిపాల్ సుంకన్న ఓ అంగీకార పత్రం రాసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇనుప టేబుల్ లను తయారుచేసిన విషయంపై ప్రభుత్వం నుండి ఎలాంటి బడ్జెట్ మంజూరు కాలేదు కాబట్టి, వాటిలో తాను కొన్నిటిని తీసుకొని వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుగా అంగీకార పత్రములు రాసుకున్నారు. కళాశాలలో ఏర్పడిన చిన్నపాటి సమస్యను సిబ్బందితో కలిసి పరిష్కరించుకోవాల్సిన ప్రిన్సిపల్ ఈ విషయాన్ని పోలీసుల దాకా తీసుకొని వెళ్ళిన విషయాన్ని కళాశాల సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారు



**కంపు కొడుతున్న కళాశాల**

బండి ఆత్మకూరులోని ప్రభుత్వ కళాశాల పరిసరాలు దుర్గంధాన్ని వ్యాపింప చేస్తున్నాయి. కళాశాల మైదానంలో చెత్త కుప్పలు, కంప చెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ ప్రాంతంలోని కొందరు ప్రజలు కళాశాల మైదానాన్ని బహిర్భూమిగా వినియోగించుకుంటున్నారు. వర్షం పడినప్పుడు అంత ఈ ప్రాంతం కంపు కొడుతూ ఉంది. మూడు నెలలుగా కళాశాలలో ఇదేవిధంగా ఉన్నప్పటికీ ఈ విషయంపై ప్రిన్సిపల్ ఏ మాత్రం చర్య తీసుకోవడం లేదు. కళాశాలకు సంబంధించిన మరుగుదొడ్ల మరమ్మతులకు నోచుకోవడం లేదు. మినరల్ వాటర్ ప్లాంట్ చెడిపోయి మూడు నెలలు అయినప్పటికీ మరమ్మతులు చేయించడం లేదు. కళాశాల లోని విద్యార్థులు బయటి నుండి నీళ్లు తెచ్చుకుంటూ దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ప్రయోజనం మాత్రం శూన్యం. మినరల్ వాటర్ ప్లాంట్, కళాశాల మైదానం మరమ్మతుల కొరకు ప్రిన్సిపాల్ గ్రామంలోని పలువురు నాయకులను ఆశ్రయిస్తూ ఉండటంతో నాయకులు సైతం ప్రిన్సిపాల్ పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. కళాశాల గురించి పత్రికలలో లేనిపోని కథనాలు వస్తూ ఉంటాయి. వాటి గురించి ఏమాత్రం పట్టించుకోవద్దు టేక్ ఇట్ ఈజీ అని లెక్చరర్ లకు ప్రిన్సిపాల్ ఇటీవల కాలంలో హితబోధ చేయడం కొసమెరుపు.

## నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తాం

### బిఎల్ఓ లను హెచ్చరించిన తహసిల్దార్



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 29 :** సర్ ప్రక్రియ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పదిమంది బూతు లెవెల్ అధికారులకు బండి ఆత్మకూరు తహసీల్దార్ పద్మావతమ్మ సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ను వేగవంతంగా పూర్తి చేయాలని తాసిల్దార్ బూతులు అధికారులను ఆదేశించారు. ఓటర్ వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, వాటిని నిశితంగా పరిశీలించి డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. మండలంలో పనిచేస్తున్న పదిమంది బూతు లెవెల్ అధికారులు సర్ సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారం డిజిటలైజేషన్లో 10 శాతం కంటే తక్కువగా నమోదు చేశారని తెలిపారు. మండలంలో 38,432 మంది ఓటర్లు ఉండగా 38,196 మంది ఓటర్లకు ఎన్ని మరేషాన్ పత్రాలను అందజేశారని తాసిల్దార్ తెలిపారు. కేవలం 8046 మంది ఓటర్లకు మాత్రమే ఎనిమరేషన్ పత్రాలను డిజిటలైజేషన్ చేశారని తెలిపారు. మండలంలో 20 శాతం మాత్రమే డిజిటలైజేషన్ ప్రక్రియ జరిగిందని, పేర్కొన్నారు. బూత్ లెవెల్ అధికారులు సర్ విషయంలో అలసత్వంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేస్తామని తహసీల్దార్ పద్మావతమ్మ హెచ్చరించారు.

## ప్రజా సమస్యలను సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు అందించాలి

### పీజీఆర్ఎస్ అర్జీలలో రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులను పూర్తిగా తగ్గించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజల సమస్యల పరిష్కారంలో సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ సంబంధిత అధికారులను ఆదేశిం చారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (ాబఎశ్రీఅఎ +తీఅవఋఅఎవ =వంతీవంయిశ్రీ ాఎర్వఎ -ా+=ా) కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించి, వాటి పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ యంత్రాంగం యొక్క అత్యంత ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత సేవా ప్రమాణాల (ఎస్ఎల్ఏ) గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా, ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని సూచించారు. అలాగే, పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, పూర్తి వివరాలతో, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని తెలిపారు. పెండింగ్ వినతులన్నింటినీ అత్యవసరంగా పరిష్కరించి, ఇకపై ఎలాంటి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, అనురాధ, డి.ఆర్.డి.ఏ రమణా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్లు మరియు హెల్పర్స్ పై పని ఒత్తిడి భారం తగ్గించండి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె. లలిత

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ కు పలు ప్రధానమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ఎందుకంటే అంగన్వాడి కేంద్రాలలో, గర్భవతులు బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులకు, ప్రభుత్వం ఇచ్చే, రైస్, దాలు,ఆయిలు, బాలామృతము బాల సంజీవని కిట్టు, ఎగ్స్ మిల్క్, వీటన్నింటిని వారికి ఇంటికి టేకుమ్ రేషన్ ఇవ్వడానికి, స్టాక్ లన్ని సమయానికి రాక, తీవ్ర ఇబ్బందులకు ( ఆన్లైన్ మొబైల్ లో ) గురి అవుతు వర్కర్లందరూ అనారోగ్యాలకు గురి ఆవుతూ బీపీలు షుగర్లు పెరిగిపోతూ చాలా ఇబ్బందులు పడుతున్నాము. మరియు మూడు నుండి ఆరు సంవత్సరముల చిన్నారులకు ప్రీస్కూల్ నిర్వహించాలి.మరియు పై పనులు చేయడానికి సమయం సరిపోక, ప్రభుత్వం ఇచ్చిన మొబైల్లు సహకరించక, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాము. మరియు, గర్భవతులకు, బాలింతలకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పథకం ఆన్లైన్ చేయటం, మొబైల్ సహకరించక, టవర్లు రాక, నెట్ సెంటర్లలో డబ్బులు ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేపిస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ అయినప్పటినుండి, గర్భవతులు, బాలింతలు డబ్బులు ఇంకా రాలేదని, అంగన్వాడి సెంటర్ల చుట్టూ, అంగన్వాడి టీచర్ల ఇండ్ల చుట్టూ, తిరిగి తిరిగి పోతున్నారు, మరియు స్టాకులు లేటుగా వస్తున్నందువలన, వచ్చిన వెంటనే ఇస్తున్నప్పటికీ,పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ సర్వేలో లాభక్తులు రెండు నొక్కుతున్నారని, పదేపదే మెసేజ్ లు పెట్టి సంబంధిత అధికారులు వర్కర్స్ ను తీవ్ర అనారోగ్యాలకు



గురిచేస్తున్నారు.ఇది ఎంత మాత్రం సమంజసం అనేది, పై అధికారులు గమనించాలి. దీనికి తోడుగా మరియు ఈ వారంలో, నవచేతన యాప్ లో, పిల్లలకు సంబంధించిన, హెల్త్ కండిషన్ కు సంబంధించి, ఒక బిడ్డకు 20 నిమిషాలు, తల్లిదగ్గర సమాచారం తీసుకుని, బిడ్డ వివరాలు పొందుపరచాలని, పదేపదే మెసేజ్లు పెడుతూ, వర్కర్స్ ను సంబంధించిన అధికారులు తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీటితోపాటు పోషణ ట్రాకర్లో యఫ్ ఆర్ యస్ చేయాలి. బాల సంజీవిని లో 25 రోజులకు, టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నట్లు అన్ని వివరాలు పొందుపరచాలి. మరియు హెల్పర్ల ప్రమోషన్ లో సర్వీస్ ను మూడు సంవత్సరాల కుదించాలని, మరియు ప్రీస్కూల్ జరపాలి. మనకున్నటువంటి తొమ్మిది నుండి నాలుగు గంటల సమయంలోపు ఈ పనులన్నీ చేయలేక, మెసేజ్లు వత్తిడి తట్టుకోలేక, రోజురోజుకు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారు. దీనికంతటికి ప్రభుత్వమే కారణము. రోజురోజుకు పని భారం పెంచుతూ, కేంద్రాల నిర్వహణ చాలా ఇబ్బంది అవుతున్న పరిస్థితి. కావున ఆరో తేదీ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించుచున్నాము. అంతలోపు సంఘాల నేతలు పిలిపించి సమస్యలు పరిష్కరించాలి. లేనిపక్షంలో, సోదర సంఘాలన్నింటినీ కలుపుకొని, ఉద్యమం బాట పట్టవలసి వస్తుందని ప్రభుత్వానికి, సంబంధించిన అధికారులకు తెలియజేస్తున్నాము. సమస్యలు పరిష్కరించమని, వెంటనే వేతనాలు పెంచాలని, మంత్రివర్యులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ , కమిషనర్ కడప కు వెళ్లినప్పుడు అంతా, ఇంకొక అదనపు పనిని పెంచుతూ , తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న వర్కర్స్, హెల్పర్స్ అంతా, ఈ పనులన్నీ చేయలేక అనారోగ్యాల పాలవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి, ఆరోగ్యశ్రీ ఎక్కడ పని చేయడం లేదు. ప్రభుత్వ పథకంలో గత 50 సంవత్సరాల నుండి పనిచేస్తూ, ఎలాంటి ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ , సౌకర్యాలు లేక చేతి డబ్బులు పెట్టి వైద్యం చేయించుకోలేక, అక్కడక్కడ చనిపోతున్నారు, కొన్నిచోట్ల రాజీనామాలు చేసి వెళ్ళిపో తున్నారు, అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదు, ఇస్తామన్న గ్రాజుడ్యూటీకి, ఇంతవరకు సరియైన గైడ్లైన్స్ లేవు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలి.లేనియెడల ఉద్యమమే మార్గంఅని ఏపీ అంగన్వాడి వర్కర్, & హెల్పర్స్ అసోసి యేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఇంచార్జ్ ఆర్ . రవీంద్రనాథ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె .ప్రేమ,జె . లలిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పీజీఆర్ఎస్ లో వచ్చే దరఖాస్తుల సమస్యలను పరిష్కరిస్తాం.. జాయింట్ కలెక్టర్

### బనగానపల్లె పీజీఆర్ఎస్ లో పాల్గొన్న నంద్యాల జాయింట్ కలెక్టర్



**బనగానపల్లె జూన్ 29నందిపత్రిక** పజాసమస్యల పరిస్కార వేదికలో వచ్చే దరఖాస్తులను పరిస్కారిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తెలిపారు.ప్రతి సోమవారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో సోమవారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పాల్గొని అర్జీదారుల సమస్యలు విన్నారు. అనంతరం మీడియా సమావేశంలో జెసి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రజలకు తీసుకెళ్లడమే తమ లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని అలాగే పట్టాదారు పాసు పుస్తకం ప్రతి రైతుకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.జూలై నెలలో బనగానపల్లె మండలంలోని అప్పలాపురం, కాపుల పల్లె గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందజేయనున్నట్లు జేసి తెలిపారు పీజీఆర్ఎస్ లో వచ్చే దరఖాస్తులన్నీ స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అలాగే రీ సర్వే,ఈకైవైసీ పూర్తిచేసిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ ధనుంజయ్ తెలిపారు ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ లో కొంతమంది మండల అధికారులు హాజరుకావడం లేదని తమ దృష్టికి వచ్చిందని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమం లో బనగానపల్లె ఆర్డీఓ, తహసీల్దార్ మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ఘనంగా మౌలాలి స్వామి జార్తలు



**రుద్రవరం ప్రతినిధి జూన్ 29 (నంది పత్రిక):** మండల కేంద్రమైన రుద్రవరంలో సోమవారము మౌలాలి స్వామి జార్తలు భక్తులు ఘనంగా నిర్వహించారు. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని మూడవరోజు సాంప్రదాయ బద్ధంగా మౌలాలి స్వామి జార్తలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మౌలాలి స్వామికి భక్తులు వెండి అభరణాలు, పూల సూచికాలు మేళతాళాలతో తరలించుకు వచ్చి స్వామివారికి సమర్పించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. రాత్రంతా గ్రామంలో చావిడి నిర్వాహకులు భక్తులు మేళతాళాలతో మౌలాలి స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంలో భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామోత్సవంలో మౌలాలి స్వామిని భక్తులు కనుల విందుగా తిలకించారు. జార్తల సందర్భంగా చావిడి నిర్వాహకులు పలువురు పెద్దలు భక్తుల సహకారంతో గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### డాక్టర్ సాబా

**జూపాడుబంగ్లా :జూన్: 29: (నంది పత్రిక)** వర్షాకాల ప్రభావంతో దోమల ఉధృతి పెరిగి డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు జ్వరాలుపట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాబా సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాబా మాట్లాడుతూ దోమల నిల్వ నీటిలో, ఇంటి పరిసరాలలో పేరుకుపోయిన పాత వస్తువులలో పెరిగే వ్యాధులను వ్యాప్తి చేస్తాయని తెలిపారు. పాడైన డబ్బాలు, టైర్లు, ప్రాంతాలలో నిల్వ నీరు, ఉండకుండా చూసుకోవాలని సూచించారు. డెంగ్యూ జ్వరానికి సంబంధించి సాధారణంగా తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, నీరసము, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని, కొన్ని సందర్భాల్లో రక్తనాళాలు ప్రభావితమై ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆమె తెలిపారు. చికిత్సను ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికెన్ గున్యా వ్యాధి 'ఏడిఎస్' దోమల ద్వారా వ్యాపిస్తుందని, ఈ దోమలు సంక్రమించిన వ్యక్తి నుండి ఆరోగ్యవంతులకు వ్యాధిని వ్యాప్తి చేస్తాయని చెప్పారు. చలి జ్వరము, తలనొప్పి, వాంతులు, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. టైఫాయిడ్ వంటి వ్యాధులు కలుషిత ఆహారము, నీటి ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, హెపటైటిస్- ఏ, హెపటైటిస్- ఈ వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చుని డాక్టర్ సాబా సూచించారు.



## అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### -పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు, ముగ్గురు పరారి

**కొత్తపల్లి - నంది పత్రిక :** శాంతి యుతంగా ఉన్న గ్రామాల్లో ఎవ్వరైనా అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ జయశేఖర్ సోమవారం రాత్రి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలమేరు గువ్వలకుంట్ల గ్రామం నుంచి బండినాయిని పాలెం వెల్లే రహదారిలో గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని చెప్పారు. ఇందులో ముగ్గురు వ్యక్తులు పడ్డపడినట్లు చెప్పారు. మరోముగ్గురు పరారీలో ఉన్నారని చెప్పారు. వీరి వద్ద నుంచి రూ.5350 నగదు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను 5రోజుల్లోపు పూర్తిచేయాలి

**ప్రజలకు మంచి సేవలందించి సానుకూల ప్రజాభిప్రాయం పెంపొందించేలా కృషి చేయాలి**

**ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు**

**ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను 5రోజుల్లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతి ఆదేశాన్ని, ప్రతి గడువును ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. వారు ఇచ్చిన టైమ్‌టేబుల్ ప్రకారం ఏ నివేదికను ఏ రోజు, ఏ సమయానికి సమర్పించాలో, అదే రోజు, అదే సమయానికి సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘానికి సంబంధించిన పనుల్లో మాత్రం ఎలాంటి నిర్లక్ష్యానికీ అవకాశం ఉండకూడదన్నారు.. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పనిని చాలా వరకు సమర్థవంతంగా పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియలో పురోగతి శాతం తక్కువగా ఉందని, శనివారంలోపు ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌లో ప్రతిరోజూ కనీసం 10 శాతం పురోగతి సాధించాలని కలెక్టర్ ఈ ఆర్వో లు, ఏ ఈ ఆర్వో లను ఆదేశించారు.. నిరంతరం బి ఎల్ వో లతో సమీక్షిస్తూ, పురోగతి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు ప్రజలకు మంచి సేవలందించి సానుకూల ప్రజాభిప్రాయం (గ్రాశీంఞ్‌అజవ ాబఎశ్రీఅష ావతీఎవజ్‌అశీఅ) పెంపొందించేలా కృషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. రెవెన్యూ, సర్వే, డీపీఓ, జీఎస్‌డబ్ల్యూఎస్, డీఆర్డీఏ, డిటిసి, సంక్షేమ వసతి గృహాలు, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్, హార్టికల్చర్, దీపం, స్వర్ణ గ్రామం,స్వర్ణ వార్డు తదితర శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి శాఖ తమ పనితీరును ప్రస్తుతం ఉన్న శాతం నుండి కనీసం 10 శాతం మెరుగుపరచి, ప్రజల సంతృప్తి స్థాయిని 80 శాతానికి పైగా తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. హార్టికల్చర్ శాఖకు సంబంధించి సాగునీరు అందుబాటులో ఉన్న భూముల్లో ఉద్యాన పంటల విస్తరణ పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నీటిపారుదల సౌకర్యం ఉన్న భూముల్లో ఉద్యాన పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=గా)ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్వే, రెవెన్యూ శాఖల అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు సమన్వయంతో పనిచేసి ఫిర్యాదులను నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించాలన్నారు. గత రెండేళ్లుగా పీజీఆర్ఎస్ విధివిధానాలు (ఘాగా)పై పలుమార్లు శిక్షణలు, సూచనలు ఇచ్చినప్పటికీ ఇంకా నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. 40 రోజుల ఘాఘా గడువులో చివరి రోజుల్లో మాత్రమే ఫిర్యాదులను తెరిచి, సంబంధం లేని ఎండార్స్‌మెంట్‌లతో మూసివేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సర్వేయర్లు నోటీసులు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడం, సర్వే అనంతరం నివేదికలను సమర్పించకపోవడం వంటి అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితిని ఇకపై సహించబోమని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పీజీఆర్ఎస్, భూ రికార్డుల నిర్వహణ (=గా=)లో జిల్లా పనితీరు మెరుగుపడేలా ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే తహసీల్దార్లు, వీఆర్ఓలు తదితర అధికారులపై చర్యలకు సంబంధించిన ఫైళ్లను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ డీఆర్ఓను ఆదేశించారు.. ప్రతిరోజూ కొత్తగా వచ్చిన ఫిర్యాదులు, ఘాఘా గడువులో ఉన్న కేసులను పరిశీలించి, అదే రోజు వాటిని ఓపెన్ చేసి సంబంధిత పిటిషనర్‌తో మాట్లాడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత , అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 3 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

**హెలిపాడ్,బహిరంగ సభ వద్ద పగడ్బందీ ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**జమ్మలమడుగు బ్యూరో చీఫ్, జూన్ 29 నంది పత్రిక** జూలై 3 న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా రాయలసీమ ప్రజల కల నెరవేర్చే దిశగా.. జిల్లాలో జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ల వద్ద ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభానికి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, స్టీల్ ప్లాంట్ ప్రతినిధులతో కలిసి సోమవారం పరిశీలించారు.జమ్మలమడుగు నియోజక వర్గ పరిధిలోని సున్నపురాళ్ళ పల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేయనున్న ప్రాంతాన్ని,హెలిపాడ్, బహిరంగ సభ జరగనున్న ప్రాంతాలను పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..** జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో.. ఈ ప్రాంతవాసుల కలను సాకారం చేసే దిశగా అతి త్వరలోనే ఉక్కు కర్మాగార నిర్మాణం తొలిదశ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేసే దిశగా ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రాక సందర్భం గా జరుగుతున్న ముమ్మర ఏర్పాట్లు లో హెలిపాడ్, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలకు సంబంధించి జిల్లా ఎస్పీ, జేఎస్ డబ్ల్యూ యాజమాన్య ప్రతినిధులు, సంబందిత అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ కర్మాగారం నిర్మాణం కార్యరూపం దాల్చితే.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వడం, వేలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెసి డాక్టర్ నిధి మీనా, సబ్ కలెక్టర్ భావన, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష,స్టీల్ ప్లాంట్ బిజినెస్ హెడ్ యోగేష్ బేడీ, ప్లాంట్ హెడ్ రాజేష్ పూరి,, లైజనింగ్ కార్పోరేట్ హెడ్ కనకరావు, ఎపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయమే భవిష్యత్తుకు బలమైన పునాది..!





**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**ఆధునిక సాగుతో రైతులు అధిక ఆదాయం సాధించాలి : ఎమ్మెల్యే**

**పొన్నతోటలో ఘనంగా ఏరువాక పున్నమి2026 ప్రారంభోత్సవ వేడుక**

**జమ్మలమడుగు, బ్యూరో చీఫ్ జూన్ 29 : నంది పత్రిక** వ్యవసాయాన్ని చులకనగా చూడకూడదని, దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వ్యవసాయ రంగమే అని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు సందేశాన్నిచ్చారు.

సోమవారం సాయంత్రం జమ్మలమడుగు మండలం పొన్నతోట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి "ఏరువాక పున్నమి2026" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని చులకనగా చూడడం సరికాదని, అది ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనాధారం అని అన్నారు. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొంటూ, యువత కూడా వ్యవసాయంపై ఆసక్తి పెంచుకుని ఆధునిక పద్ధతులతో సాగు చేయాలని సూచించారు.వరి సాగుపై మాట్లాడుతూ.. ఒకప్పుడు నీటి లభ్యత ఉంటే వరి పంటనే ప్రధానంగా సాగు చేసేవారని, అయితే ప్రస్తుతం సాగు వ్యయం గణనీయంగా పెరగడంతో ఆశించిన మేర లాభాలు రావడం లేదని చెప్పారు. అందువల్ల రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడంతో పాటు, నీటి వనరులను పొదుపుగా వినియోగించే పద్ధతులను అవలంబించాలని సూచించారు. పండ్ల తోటలు, వాణిజ్య పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గోదావరి జిల్లాల మాదిరిగానే మన జిల్లాలో కూడా కొంతమంది రైతులు ఎకరాకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణతో పాటు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాగు చేస్తే రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని అన్నారు.ఆధునిక వ్యవసాయమే రైతుల విజయానికి మార్గమని తెలుపుతూ.. డ్రిప్ ఇరిగేషన్, ఫెర్టిగేషన్, సమతుల్య ఎరువుల వినియోగం వంటి శాస్త్రీయ పద్ధతులను రైతులు విస్తృతంగా అనుసరించాలని సూచించారు. నీటి పొదుపుతో పాటు దిగుబడి, నాణ్యత పెరగడానికి ఈ విధానాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు.ఎరువుల వినియోగంపై కూడా రైతులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం యూరియాను సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని, ఏపీ ఏఎంఎస్ యాప్ ద్వారా రైతులు తమకు కేటాయించిన ఎరువులను సులభంగా పొందవచ్చని చెప్పారు. అలాగే డీఏపీకి బదులుగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పీ)తో పాటు యూరియా వినియోగిస్తే ఎకరాకు సుమారు రూ.500 వరకు ఖర్చు ఆదా అవుతుందని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా కొత్త పద్ధతులను స్వీకరించి, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా తీర్చిదిద్దాలని రైతులకు పిలుపునిచ్చారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి: ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. రైతు కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు సాంప్రదాయ సాగుతో పాటు కాలానుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి దిగుబడిని, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

పంటల ఎంపికలో మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని, అధిక ఆదాయం వచ్చే ఉద్యాన, వాణిజ్య పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సూక్ష్మ నీటిపారుదల పథకాలు, వ్యవసాయ యంత్రాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రకృతి వనరులను సంరక్షిస్తూ నీటిని పొదుపుగా వినియోగించడం నేటి అవసరమని పేర్కొన్న ఆయన, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటిపారుదల విధానాలను రైతులు విస్తృతంగా వినియోగించాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే ఖర్చు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఏరువాక పున్నమి రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని, ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రతి రైతు మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.అంతకుముందు పొన్నతోట గ్రామ పొలంలో.. ఏరువాక పున్నమి ఉత్సవ కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు బసవన్నలకు పూజ చేసి.. కాడెద్దుల నాగలి పట్టి దుక్కులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నతోట గ్రామంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, ప్రకృతి వ్యవసాయం, ఏపీ ఎంఐపి, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## సంగమేశ్వరుడికి లక్ష బిల్వ దళముల పూజ



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండల పరిధిలోని సప్తనది సంగమేశ్వరంలో సోమవారం జేష్ఠ శుక్ల పౌర్ణమి ఏరువాక పౌర్ణమి రోజున తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ నుంచి భక్తులు వచ్చివేపధారు శివలింగాకారుడైన సంగమేశ్వరుడికి ప్రత్యేకంగా బిల్వదళ మాల, లక్ష బిల్వదళములు తీసుకొచ్చి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేశారు. అదేవిధంగా వేపధారు శివలింగానికి సాయంత్రం సమయంలో మంగళహారతి సమయంలో డమరుకం సమర్పించారు.

## ప్రతిభకు పట్టం – నంది అవార్డు కైవసం

**కోలాటం గురువు గజ్జల పెద్ద మద్దిలేటికి నంది అవార్డు ప్రదానం.**

**2026 సువర్ణ నంది అవార్డ్స్ నంది అవార్డ్స్ ప్రధానంలో గజ్జల మద్దిలేటి కి ఘన సన్మానం**

**శిరివెళ్ల, (నంది పత్రిక)**సిరివెళ్ల మండలంలోని మహాదేవపురం గ్రామానికి చెందిన ప్రముఖ కోలాటం గురువు గజ్జల పెద్ద మద్దిలేటి ప్రతిష్టాత్మక స్వర్ణ నంది అవార్డ్స్ డైనమిక్ స్టార్ అవార్డ్స్ 2026లో నంది అవార్డును అందుకుని గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలో జూన్ 28న నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ పురస్కారం అందజేశారు. కార్యక్రమాన్ని వ్యవస్థాపక అధ్యక్షురాలు పి. శిరీష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రధాన కార్యదర్శి ఎస్. యాదగిరి, ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్ రావు, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.చిన్న వెంకటేశ్వర్లు, గజ్జల లచ్చుమ్మ దంపతుల కుమారుడైన పెద్ద మద్దిలేటి (47) ఎన్నో ఏళ్లుగా కోలాటం జానపద కళను పరిరక్షిస్తూ, యువతకు శిక్షణ అందిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. ఆయన కళా సేవలను గుర్తిస్తూ ప్రముఖుల చేతుల మీదుగా నంది అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మహాదేవపురం గ్రామ ప్రజలు, కళాభిమానులు, స్నేహితులు పెద్ద మద్దిలేటికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కోలాటం వంటి జానపద కళల పరిరక్షణలో ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది పత్రిక

మంగళవారం 30 - 06 -2026

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించండి.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ 29 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ( సర్) పారదర్శకంగా, త్వరితగతిన నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ, త్రాగునీటి పరీక్షలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారం, డిజిటల్ డోర్ నంబర్స్, పారిశుధ్యం, సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తత తదితర అంశాలపై అన్ని విభాగాల అధిపతులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ( సర్) పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. బి.ఎల్.ఏ ల తో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు త్రాగునీటి పరీక్షలు నిర్వహించి నిర్థిష్ట సమయంలో సరఫరా చేయాలని తెలుప్పారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. డిజిటల్ డోర్ నంబర్ల ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రుతుపవనాల పవనాల రాకతో వర్షాలు పడనున్నాయని తెలిపారు. ఈ లోపు నగరంలోని ప్రధాన మురుగు కాలువల్లో చెత్తచెదారం తొలగించి నీరు సజావుగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఏసీపీలు మూర్తి, పార్వతి ప్రియ, డి.ఈ. లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మీదుగా బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే... టోల్ ఫీజు రూ.195!

బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో తొలి దశలో భాగంగా బేతమంగళ నుంచి బైరెడ్డిపల్లె వరకు 25 కిలోమీటర్ల మేర కొత్త మార్గాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనాా×) రాకపోకలకు అందుబాటులోకి తెచ్చింది. జూన్ 25 నుంచి ఈ మార్గంలో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణ దూరం దాదాపు 100 కిలోమీటర్లకు చేరింది. ఇప్పటికే కర్ణాటకలోని హొస్కోటె నుంచి బేతమంగళ వరకు 71 కిలోమీటర్ల మార్గం వినియోగంలో ఉండగా, తాజా విస్తరణతో బైరెడ్డిపల్లె వరకు నిరంతరాయంగా ప్రయాణించే వీలు కలిగింది. ఎన్ హెచ్ఏఐ విడుదల చేసిన టోల్ నోటిఫికేషన్ ప్రకారం, హొస్కోటె నుంచి బైరెడ్డిపల్లె వరకు ప్రయాణించే కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీగా రూ.195 నిర్ణయించారు. మొత్తం 262 కిలోమీటర్ల పొడవైన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పూర్తయితే బెంగళూరు-చెన్నై మధ్య ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న ఆరు గంటల నుంచి కేవలం మూడు గంటలకు తగ్గనుంది. ఈ ప్రాజెక్టు కర్ణాటక (72 కి.మీ.), ఆంధ్రప్రదేశ్ (85 కి.మీ.), తమిళనాడు (106 కి.మీ.) రాష్ట్రాల గుండా వెళ్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 85 కిలోమీటర్ల పనులను మూడు ప్యాకేజీలుగా విభజించగా, వాటిలో రెండు దాదాపు పూర్తయినట్టు ఎన్ హెచ్ఏఐ అధికారులు తెలిపారు. అటవీ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న పనులను కూడా వేగవంతం చేస్తున్నారు. కొత్తగా ప్రారంభమైన బైరెడ్డిపల్లె టోల్ ప్లాజా వద్ద అప్పుడే రోజుకు సగటున రూ.2.2 లక్షల ఆదాయం వస్తోంది. మొత్తం ప్రాజెక్టును 2026 డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



# అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించిన కంపరాజు రాజేష్ గౌడ్.

### గ్రామీణ కళలకు జీవం పోస్తున్న గజ్జల పెద్ద మద్దిలేటికి ప్రోత్సాహకం



**శిరివెళ్ల (నంది పత్రిక) :** 2026 సువర్ణ నంది అవార్డ్స్, నంది అవార్డ్స్ గ్రహీత గజ్జల మద్దిలేటిని సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత కంపరాజు రాజేష్ గౌడ్ ఘనంగా సన్మానం చేశారు. మహాదేవపురం గ్రామానికి చెందిన ప్రముఖ కోలాటం గురువు గజ్జల పెద్ద మద్దిలేటి ప్రతిష్టాత్మక స్వర్ణ నంది అవార్డ్స్ డైనమిక్ స్టార్ అవార్డ్స్ 2026లో నంది అవార్డును అందుకొని నల్లమల అటవీ సమీప మారుమూలపల్లె అయినటువంటి మహాదేవపురం గ్రామానికి గర్వకారణం అని కంపరాజు రాజేష్ గౌడ్ కొనియాడారు. హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలో జూన్ 28న నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారం. అందుకోవడం తమ గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయని అన్నారు. చిన్న వెంకటేశ్వర్లు, గజ్జల లచ్చుమ్మ దంపతుల కుమారుడైన పెద్ద మద్దిలేటి ఎన్నో ఏళ్లుగా కోలాటం జానపద కళను పరిరక్షిస్తూ, యువతకు శిక్షణ అందిస్తూ గ్రామీణ పల్లె కలలకు జీవం నింపుతున్నారని రాజేష్ గౌడ్ తెలియజేశారు. పెద్ద మద్దిలేటి కి కంప రాజు రాజేష్ గౌడ్ పట్టు శాలువ కప్పి పూలమాలవేసి ప్రోత్సాహక బహుమతి అందించి ఘనంగా సన్మానం చేయడం విశేషం ఈ కార్యక్రమంలో మహాదేవపురం గ్రామ ప్రజలు, కళాభిమానులు, స్నేహితులు పాల్గొని పెద్ద మద్దిలేటికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# నగరపాలక సంస్థకు 28వినతులు.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 29 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 22 మంది వినతులు సమర్పించగా, ఆరు మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. మునిరెడ్డి నగర్ లోని మా ఇంటి పక్కన వారు ఎటువంటి నెట్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు ఇబ్బందిగా ఉంది, నీటి పన్ను ఎక్కువగా వస్తోంది పరిష్కరించాలని, శివజ్యోతినగర్ లో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని, సుబ్బారెడ్డి నగర్, శివజ్యోతి నగర్ లో త్రాగునీరు, మురుగునీరు కలసి పోతున్నాయి పరిష్కరించాలని, డ్రైనేజి కాలువలు శుభ్రం చేయాలని, ఈట్ స్ట్రీట్ నందు అక్రమంగా మాంసాహారం విక్రాయిస్తున్నారు పరిష్కరించాలని, జి.ఎస్.కే. టవర్స్ పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మించిన గదులు తొలగించాలని, కోటకొమ్మల వీధిలో విధ్యుత్ దీపాలు పెంచాలని, ఐ.ఎస్.మహల్ వద్ద గల తుడా అపార్ట్మెంట్ నందు కామన్ ఏరియాలో గుడి నిర్మాణన్ని ఆపాలని, న్యూ ఇందిరా నగర్ లో మురుగునీటి ప్రవాహం వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువా రెడ్డి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





### రోగుల సమస్యలపై నేరుగా ఆరా, అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు.

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 29 నంది పత్రిక**ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మికంగా తనిఖీ చేశారు సోమవారం నాడు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితనిఖీ చేసి వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరైన వైద్యం అందుతున్నదా? వైద్యులు, సిబ్బంది సకాలంలో స్పందిస్తున్నారా? మందులు అందుబాటులో ఉన్నాయా? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? అని రోగులు, వారి కుటుంబ సభ్యులను నేరుగా ప్రశ్నించి సమస్యలను తెలుసుకున్నారు.

రోగులు తెలిపిన సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సంబంధిత వైద్యాధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల సేవలు, రోగుల పట్ల సిబ్బంది వ్యవహారశైలిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను కార్యాలయానికి పరిమితం కాకుండా నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ ఆసుపత్రి సిబ్బందిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలనే చైతన్యాన్ని ఆమె తీసుకొచ్చారు.డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సర్,ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి : తహసిల్దార్ ఐ విజయశ్రీ.



**శిరివెళ్ల (నంది పత్రిక):** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చేపడుతున్న సర్ ప్రక్రియను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని తహాశీల్దార్ ఐ విజయశ్రీ బిఎల్ఓలకు సూచించారు. మండల పరిధిలోని బోయలకుంట్ల గోవిందపల్లె శిరివెళ్ల తదితర గ్రామాలలో జరుగుతున్న సర్ ప్రక్రియ సర్వే నిర్వహణలో చేపట్టాల్సిన విధివిధానాలపై బి ఎల్ ఓ లు బిఎల్ఎ లు, మరియు ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ నిర్వహణ చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియలో మరణించిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, డబుల్ ఓట్లను తొలగించడం జరుగుతుందన్నారు. కొత్తగా ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని బి ఎల్ వో లు ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారు అడిగిన సరైన పత్రాలు అందించాలని తెలిపారు. ఓటరు జాబితా నుండి ఓటును తొలగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఇటువంటి వాటిని ఓటర్లు నమ్మరాదని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల కమిషన్ పూర్తి పారదర్శకంగా సర్ ప్రక్రియను నిర్వహిస్తుందని ఎటువంటి పొరపాట్లు జరిగే అవకాశం లేదన్నారు. జూలై నెల 21 తర్వాత డ్రాఫ్ ఓటర్ జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని, బి ఎల్ ఏ లకు అందజేసిన ఓటరు జాబితా ప్రకారం కొత్తగా ప్రదర్శించిన ఓటర్ జాబితాలో ఎవరివైనా ఓటు నమోదు కాకుంటే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసి ఓటు నమోదు అయ్యేలా చూసుకోవాలని బిఎల్ఏ లను ఆదేశించినట్లు తహాశీల్దార్ విజయశ్రీ తెలిపారు.

# జిల్లాలోని ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ 2.0లో పంట నమోదు చేసుకోవాలి

### రైతులకు వేగవంతమైన, పారదర్శక సేవలే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 29, నంది పత్రిక** జిల్లాలోని రైతులు ఖరీఫ్2025 సీజన్ నుంచి వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ఏపీఏఐఎంఎస్ 2.0 (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తూ రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు ఏపీఏఐఎంఎస్ 2.0ను అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఏపీఏఐఎంఎస్ 2.0లో నమోదు చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల వివరాల ధృవీకరణ, పంటల కొనుగోలు, అలాగే పంటలకు సంబంధించిన ఇతర సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఏపీఏఐఎంఎస్ 2.0 ద్వారా రైతులకు పలు ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. రైతులు నమోదు చేసిన పంట వివరాల ఆధారంగా పంటలకు సంబంధించిన వ్యక్తిగత సూచనలు, చీడపీడలు, వ్యాధులపై ముందస్తు హెచ్చరికలు, తక్షణ నివారణ చర్యలకు సంబంధించిన సమాచారం మొబైల్ సందేశాల రూపంలో అందుతుందని వివరించారు. అలాగే పంట నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతుందని, ఇన్‌పుట్ సబ్సిడీలు మరియు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో ఖచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు. రైతులు పలుమార్లు పత్రాలు సమర్పించాల్సిన అవసరం తగ్గి, ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. భూ యజమానులతో పాటు అర్హత కలిగిన కౌలు రైతులు కూడా నిర్దేశిత విధానంలో ఏపీఏఐఎంఎస్ 2.0లో నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి రైతు తప్పనిసరిగా సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ పంట వివరాలను ఏపీఏఐఎంఎస్ 2.0లో నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. రైతులు నమోదు చేసిన వివరాలు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక డిజిటల్ వ్యవసాయ సేవల ద్వారా ప్రభుత్వ ప్రయోజనాలను పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

# మధు లోహితను సన్మానించిన మంత్రి నారా లోకేష్



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 29:** బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదివిన మధు లోహిత ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో స్టేట్ టాపర్ గా నిలిచింది. సీనియర్ బైపీసీలో 1000 మార్కులకు గాను 988 మార్పులు సాధించి రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో టాపర్ గా నిలిచింది. సోమవారం విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మధులోహితను సన్మానించి సత్కరించారు. ఫలితాలలో అత్యంత ప్రతిభ క నపరిచిన విద్యార్థులను సన్మానించడంతోపాటు వారి తల్లిదండ్రులను సైతం అభినందిస్తూ మంత్రి లోకేష్ సత్కరించారు. ఈ సందర్భంగా 52,000 విలువచేసే లాప్టాప్ లను మంత్రి లోకేష్ అందజేశారు.

# రైతులకు నిరంతర సాగునీరు అందేలా ఇరిగేషన్, డ్రైన్స్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: బ్యూరో చీఫ్ జూన్ 29 నంది పత్రిక** జిల్లాలో రైతాంగానికి సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఇరిగేషన్, డ్రైన్స్ నిర్వహణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో సోమవారం ఇరిగేషన్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ( ఓ & ఎం) పనుల పురోగతిపై సబ్ డివిజన్ వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడారు. జిల్లాలో మొత్తం 374 ఇరిగేషన్ పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 338 పనులు గ్రౌండింగ్ పూర్తై వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా 32 షట్టర్ల మరమ్మత్తు పనులు కూడా వివిధ దశల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి కీలకమైన సాగునీటి వ్యవస్థలను సకాలంలో సిద్ధం చేయడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాలువలు, డ్రెయిన్ల పూడికతీత, కాలువల శుభ్రపరిచే పనులు, గేట్ల మరమ్మత్తులు, లీకేజీల నివారణ వంటి పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి కాలువల్లో పేరుకుపోతున్న గుర్రపు డెక్క, తూడు, చెత్తాచెదారం, ఇతర అవరోధాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి సంఘాలపై విశ్వాసంతో కాలువల నిర్వహణ బాధ్యతలను అప్పగించారని పేర్కొన్న కలెక్టర్, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేలా నీటి సంఘాల ప్రతినిధులు నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డ్రైన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్.వి. సత్యనారాయణ, ఇరిగేషన్, డ్రైన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, నీటి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ యువతకు 200కుపైగా ఉద్యోగాలు జూన్ 30న భీమవరంలో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్



**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 29, ఉంది నంది పత్రిక** జిల్లాలోని దివ్యాంగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏపీ ఎస్ ఎస్ డి సి), నేషనల్ కెరీర్ సర్వీస్( ఎన్ సి ఎస్ ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన భీమవరంలోని ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్లేస్‌మెంట్ డ్రైవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎనిమిది ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, దాదాపు 200కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పురుష, మహిళా దివ్యాంగ అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్హతలకు అనుగుణంగా వివిధ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 95020 24765 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# నిత్య యోగంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం ప్రతి ఉద్యోగి యోగ సాధనను దినచర్యలో భాగం చేసుకోవాలి




## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ జూన్ 29, నంది పత్రిక:** మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి యోగ సాధన ఉత్తమ మార్గమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగాను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం అనంతరం సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డితో కలిసి "నిత్య యోగం" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఉద్యోగ, వ్యక్తిగత బాధ్యతలతో ప్రతి ఒక్కరూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో యోగ సాధన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని తెలిపారు. "నిత్య యోగం సంపూర్ణ ఆరోగ్యం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నిత్యం యోగాభ్యాసం చేయాలని సూచించారు. యోగాసనాల్లో ప్రతి ఆరోగ్య సమస్యకు ఉపశమనం కలిగించే ప్రత్యేక ఆసనాలు ఉన్నాయని, యోగ సాధన సంజీవనిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, ఒత్తిడి నియంత్రణ, జీవనశైలిలో క్రమశిక్షణ పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన "నిత్య యోగం" కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ ఉదయం 5.30 గంటల నుంచి 7.00 గంటల వరకు ఆన్‌లైన్ .1 ద్వారా యోగా శిక్షకుడు బి.చంద్రశేఖర్ (సెల్ నెంబర్.9515925677) యోగాభ్యాసంలో శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ యోగ సాధనలో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి మరింత ఉత్సాహంగా, మానసిక ప్రశాంతతతో, సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలంటే యోగ సాధన ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సమర్థవంతమైన పరిపాలనకు బలమని, అందుకే ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..




# డిజిటలైజేషన్, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**నరసాపురం బ్యూరో చీఫ్: జూన్ 29, నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్రోల్మెంట్ ఫారాల డిజిటలైజేషన్, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

నరసాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన ఆయన, మ్యాపింగ్, డిజిటలైజేషన్ పనుల పురోగతిని బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌వోలు) అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఓటర్ల నమోదులో పూర్వీకుల వివరాల ఆధారంగా అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశముందని తెలిపారు. ఒక బీఎల్‌వో పరిధిలోని ఓటర్ల వివరాలు మరో బీఎల్‌వో పరిధికి చెందినవిగా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలని, పాత ఓటర్ల జాబితాలో నమోదైన చిరునామాలో ఓటరు లేకపోతే వారి కొత్త చిరునామా వివరాలను సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్‌ను త్వరగా పూర్తి చేసి, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకత, బాధ్యతాయుతంగా నిర్వహించి నూరు శాతం పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, తహసీల్దార్ సత్యనారాయణ, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక పౌర్ణమి రాష్ట్ర పండుగగా రైతాంగానికి నూతనోత్సాహం





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

## వ్యవసాయంలో సాంకేతికతతో రైతులకు మరింత లాభదాయకత

## ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

**తణుకు: బ్యూరో చీఫ్ జూన్ 29, నంది పత్రిక** తణుకు మండలం మండపాక గ్రామంలో సోమవారం నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం వ్యవసాయ క్షేత్రంలో భూమి పూజ, నాగలి పూజ, ఎడ్ల పూజ నిర్వహించారు. అనంతరం ఎడ్లతో భూమిని దున్ని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి దుక్కి దున్నడంతో రైతుల్లో ఉత్సాహాన్ని నింపారు.సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏరువాక పౌర్ణమిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం రైతాంగానికి గౌరవప్రదమైన విషయమన్నారు. సంప్రదాయ వ్యవసాయ ఆచారాలను కొనసాగించడం ద్వారా ప్రకృతి కూడా అనుకూలిస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎంతో శ్రమించి ప్రపంచానికి ఆహార భద్రత కల్పిస్తున్నారని, వారి సేవలకు తన పాదాభివందనాలు తెలియజేశారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి, సకాలంలో రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేస్తున్నామని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లలో సుమారు 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు, తణుకు నియోజకవర్గంలోనే 1.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.1,030 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో 24 నుంచి 48 గంటల్లో జమ చేసినట్లు వెల్లడించారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 వ్యవసాయ డ్రోన్లలో 11 డ్రోన్లు తణుకు నియోజకవర్గానికే రావడం సంతోషకరమన్నారు. రైతులు 'రైతన్న యాప్'ను డౌన్‌లోడ్ చేసుకుని మార్కెట్ ధరలు, వాతావరణ సమాచారం, అధికారుల వివరాలు వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తున్నామని, కొబ్బరి, జామ, గులాబీ తదితర తోటల అభివృద్ధికి ఉచితంగా సహాయం అందిస్తున్నామని చెప్పారు. హైడ్రోపోనిక్స్, ఆర్కిడ్ పూల సాగు, ముత్యాల ఉత్పత్తి వంటి వినూత్న వ్యవసాయ పద్ధతుల్లో రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు లాభసాటి వ్యవసాయం లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు, సకాలంలో చెల్లింపులు, యూరియా సరఫరా, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయంలో సాంకేతికతను మరింత విస్తృతంగా వినియోగించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువతకు డ్రోన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తోందని, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, ఆధునిక పాస్‌బుక్స్, సాగునీటి సదుపాయాల మెరుగుదల వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు మరింత భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడిఏ నరేంద్ర, ఏఎంసీ చైర్మన్లు కొండేటి శివ, దాసం ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్లు వి.మోహన్, అత్తిలి రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ ఆత్మకూరి రామకృష్ణ, గ్రంథాలయం డైరెక్టర్ విశాలి, సాగునీటి సంఘం డిసి ఎల్లపు రాజు, కూటమి నాయకురాలు అయినంపూడి శ్రీదేవి, సరళాదేవి, స్థానిక నాయకులు పర్మి వెంకన్న బాబు, చిక్కాల వేణు, వ్యవసాయ శాఖ ఏవోలు, వివోలు, రైతులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బంగాళాఖాతంలో భారత్‌కు డబుల్ టెన్షన్.. చైనా, పాక్‌ల కొత్త వ్యూహం!

బంగాళాఖాతంలో భారత నౌకాదళానికి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్ నౌకాదళంలోకి కొత్తగా చేరిన అత్యాధునిక సబ్‌మెరైన్ 'పీఎన్ఎస్ హ్యాంగోర్' ఈ ప్రాంతంలో సంచరించడం, అదే సమయంలో బంగ్లాదేశ్‌లో చైనా నిర్మించిన 'బీఎన్ఎస్ పెకువా' నౌకా స్థావరం సిద్ధమవడం భారత్‌కు భద్రతాపరంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ రెండు పరిణామాలు కలిసి భారత తూర్పు తీరంలో వ్యూహాత్మక ఒత్తిడిని పెంచుతున్నాయి. చైనా సహకారంతో నిర్మించిన పీఎన్ఎస్ హ్యాంగోర్, పాకిస్థాన్‌కు అప్పగించిన 8 జలాంతర్గాములలో మొదటిది. ఇందులో ఉన్న ఎయిర్-ఇండిపెండెంట్ ప్రొపల్షన్ (ఏఐపీ) వ్యవస్థ వల్ల, బ్యాటరీలను రీఛార్జ్ చేయడానికి ఉపరితలానికి రాకుండానే మూడు వారాల పాటు నీటి అడుగున ఉండగలదు. ఇటీవల కరాచీలో నౌకాదళంలో చేరిన ఈ సబ్‌మెరైన్, శ్రీలంకలోని కొలంబోను సందర్శించి బంగాళాఖాతంలోకి తిరిగి వచ్చింది.మరోవైపు, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్ సమీపంలో చైనా నిర్మించిన బీఎన్ఎస్ పెకువా నౌకా స్థావరం కూడా ఆందోళనలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ స్థావరంలో 8 యుద్ధ నౌకలు, 6 జలాంతర్గాములను నిలిపే సామర్థ్యం ఉంది. బంగ్లాదేశ్ వద్ద కేవలం రెండు సబ్‌మెరైన్‌లే ఉన్న నేపథ్యంలో, ఈ స్థావరాన్ని చైనా, దాని మిత్ర దేశాల నౌకలు ఉపయోగించుకుంటాయని స్పష్టమవుతోంది. "చైనా, పాకిస్థాన్ యుద్ధనౌకలు ఇక్కడకు వస్తే భారత్ ఏమీ చేయలేదు. వాటిని పర్యవేక్షించేందుకు అదనపు బలగాలను మోహరించాల్సి వస్తుంది" అని భారత నౌకాదళానికి చెందిన ఓ రిటైర్డ్ వైస్ అడ్మిరల్ అభిప్రాయపడ్డారు. ఈ బేస్ చైనా, పాక్ సబ్‌మెరైన్‌లకు లాజిస్టిక్స్ హబ్‌గా మారే ప్రమాదం ఉందని రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ స్థావరం వ్యూహాత్మకంగా అండమాన్ నికోబార్ దీవులకు సుమారు 1,000 కిలోమీటర్ల దూరంలో, భారత తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం నుంచి కూడా దాదాపు అంతే దూరంలో ఉండటం గమనార్హం. బంగాళాఖాతంలో చైనా నౌకల కదలికలను ఎదుర్కోవడానికి భారత్ వద్ద శక్తిమంతమైన నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ, పొరుగు దేశాల స్థావరాలను ఉపయోగించుకుంటూ పాక్, చైనా జలాంతర్గాములు ఇంత సమీపంలో సంచరించడం తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది.



# ప్రజా ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలి



## పీజీఆర్ఎస్‌లో 160, రెవెన్యూ క్లినిక్‌లో 54 అర్జీల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరశీ: బ్యూరో చీఫ్ జూన్ 29, నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ కె.సి.హెచ్.అప్పారావు, కేఆర్ఆర్ ప్రాజెక్టు అధికారి పి.ప్రభాకర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులో పరిష్కరించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని, ఒకే సమస్యపై పునరావృతంగా అర్జీలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో పీజీఆర్ఎస్‌లో 160 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌లో 54 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన ప్రధాన అర్జీలలో భీమవరం నరసయ్య అగ్రహారం పార్క్ స్ట్రీట్ నివాసితులు గత మే నెల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి తక్షణమే మంచినీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు. పోడూరు మండలం ఆనబకాయల దిబ్బ గ్రామానికి చెందిన సామవరపు లక్ష్మీ వెంకటరమణ తాను వికలాంగురాలినని, కొబ్బరికాయల వ్యాపారం ప్రారంభించేందుకు రుణం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. తాడేపల్లిగూడెం పట్టణం 15వ వార్డుకు చెందిన గొల్ల రంగబాబు అనారోగ్య కారణాలతో ఉపాధి కోల్పోయానని, జీవనాధారం లేకపోవడంతో వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరుకు చెందిన వేంద్ర సుబ్బమ్మ తాను పుట్టుకతో అంధురాలినని, ప్రస్తుతం రూ.6 వేల వికలాంగ పింఛన్ పొందుతున్నానని, తనకు 100 శాతం సదరం ధ్రువీకరణ పత్రం ఉన్నందున రూ.15 వేల పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..



# జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో పశ్చిమగోదావరిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపాం



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ జూన్ 29 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా చదలవాడ నాగరాణి బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు సోమవారం ఘనంగా అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి రెండేళ్ల పాలనా ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు చేరవేయడంలో జిల్లా కలెక్టర్ నాయకత్వం ప్రశంసనీయమని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పశ్చిమగోదావరి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపిన ఘనత జిల్లా కలెక్టర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్, ఇనాం భూముల సమస్యల పరిష్కారం, ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహణ, దాతల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాల అమలు, రామకృష్ణ మిషన్ సహకారంతో పేద మత్స్యకారులకు 100 బోట్ల పంపిణీ, వికలాంగుల కోసం జాబ్ మేళాల నిర్వహణ వంటి వినూత్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. జిల్లా అభివృద్ధికి చేసిన కృషికి రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు అందుకోవడం జిల్లా యంత్రాంగానికి గర్వకారణమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయడం వల్లే ప్రభుత్వ కార్యక్రమాల అమలు సమర్థవంతంగా సాగుతోందన్నారు. ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయడం వల్ల జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తోందని చెప్పారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

.



# ముఖం చాటేసిన నైరుతి

## దేశవ్యాప్తంగా వర్షాల కోసం ఎదురుచూపు

## ఏరువాక సాగక రైతన్న ఆందోళన

దేశంలో నైరుతి రుతుపవనాలు జూన్ 4న కేరళ తీరాన్ని తాకినప్పటికీ, దేశంలోని చాలాప్రాంతాలు ఇంకా వర్షాల కోసం వేచి చూస్తున్నాయి. గత 146 ఏండ్ల వాతావరణ చరిత్రలో ఈ జూన్ నెల అత్యంత పొడిగా నమోదైన నెలల్లో ఒకటిగా నిలిచిందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. మొత్తంగా దేశంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ ముఖం చాటేశాయి. జూన్ 4 నుంచి 28 మధ్య సాధారణంగా 141.4 ఎంఎం వర్షం కురువాల్సి ఉండగా, ఈసారి 77.1 ఎంఎం వర్షపాతమే నమోదైంది. కదిలే మేఘాలు ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాలు, దక్షిణ-మధ్య అరేబియా సముద్రానికే పరిమితమయ్యాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన వర్షపాతం పటం రుతుపవనాల అస్థిర ప్రభావాన్ని తెలియజేస్తున్నది. గుజరాత్ 86 శాతం వర్షపాతలోటుతో ఉండగా, మహారాష్ట్రలో 60 శాతం లోటు నమోదైంది. మధ్యప్రదేశ్ లో 42 శాతం, యూపీలో 59 శాతం, బీహార్‌లో 52 శాతం, ఒడిశాలో 53 శాతం, తెలంగాణలో 32 శాతం, కర్ణాటకలో 47 శాతం వర్షపాత లోటు రికార్డయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ.. ఎల్ నినో ప్రభావం వల్ల చాలాప్రాంతాల్లో చినుకుజాడ కరువైంది. వానకాలం సాగుపై రైతుల్లో ఆందోళన పెరుగుతున్నది. జూన్ 15 నాటికి దేశంలోని దక్షిణ, తూర్పు, ఈశాన్య ప్రాంతాలకు విస్తరించిన రుతుపవనాలు, తర్వాత స్తంభించిపోయాయి. దేశంలోని చాలాప్రాంతాల్లో 40 శాతం తకువ వర్షపాతం నమోదయ్యింది. జూన్ నెల లోటును భర్తీ చేయడానికి కొంతసమయం పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. వాతావరణంలో తేమ శాతం పెరుగడం వల్ల, సుదీర్ఘ పొడికాలం తర్వాత అకస్మాత్తుగా కురిసే భారీవర్షాలు, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లా మరిపెడలో 8.35 సెం.మీ, కరీంనగర్ జిల్లా రామడుగులో 6.94 సెం.మీ, కరీంనగర్ రూరల్‌లో 6.15 సెం.మీ, జగిత్యాల జిల్లా వెల్గటూర్‌లో 5.20 సెం.మీ, మెట్‌పల్లిలో 4.31 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో 5.20 సెం.మీ, సూర్యాపేట జిల్లా మద్దిరాల్లలో 4.09 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయినట్టు అధికారులు తెలిపారు.

# కేతన్ అగర్వాల్ హత్యలో రోజుకో కొత్తవిషయం

మహారాష్ట్ర పుణెకు చెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ మర్డర్ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. హత్యకు అరగంట ముందు సియా గోయల్.. తన ప్రియుడు చేతన్ చౌదరీకి ఫోన్ చేసి రహస్యంగా మాట్లాడినట్టు కాల్ డీటెయిల్ రికార్డ్స్ ఆధారంగా అధికారులు కనుగొన్నారు. మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ విశ్లేషణ, సీడీఆర్ పరిశీలనలో ఈ విషయం బయటపడినట్టు తెలిపారు. ఈ కాల్‌ను కుట్రకు సంబంధించిన అత్యంత కీలక డిజిటల్ ఆధారంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ సంభాషణలో కేతన్‌తో తానున్న ప్రాపర్ లొకేషన్‌ను ప్రియుడు చేతన్‌కు సియా తెలిపిందని, అక్కడ ఇతర పర్యాటకులెవరూ లేరని నిర్ధారించినట్లు అనుమానిస్తున్నారు. హత్యకు సంబంధించిన ప్రణాళికను దాచిపెట్టేందుకు మూడు నెలలుగా ఇరువురూ సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్స్ వేదికగా షేర్ చేసుకున్న మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ వివరాలను తొలగించినట్లు అధికారులు గుర్తించారు. సదరు డేటాను సైబర్ నిపుణుల సాయంతో వెలికితీసేందుకు యత్నిస్తున్నట్టు తెలిపారు. తొలగించిన సమాచారం, లొకేషన్ వివరాలు, ఇంటర్నెట్ ఐపీ అడ్రస్‌లను పోల్చి చూసి.. ఈ కుట్రను నిరూపించే దిశగా ఆధారాలు సేకరిస్తున్నట్టు స్పష్టం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కేతన్, సియాలకు నవంబర్‌లో వివాహం జరగాల్సి ఉంది. కానీ ఈ పెళ్లి తనకు ఇష్టం లేకపోవడంతో సియా.. జూన్ 18న లోహగడ్ కోటకు కేతన్‌ను తీసుకెళ్లి కొండపై నుంచి తోసి హతమార్చింది. ఈ కేసులో ఆమె ప్రియుడు చేతన్ చౌదరీ కూడా నిందితుడిగా ఉన్నాడు. కాగా.. మే నెలాఖరులోనే సియా ఈ హత్యకు ఎ÷-లాన్ చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. జూన్ 14న తొలిసారి కేతన్‌ను కొండపై నుంచి తోసేందుకు యత్నించగా.. అదృష్టవశాత్తూ కేతన్ తనను తాను కాపాడుకుని ప్రాణాలతో బయటపడ్డారని వెల్లడించారు. ఆ సమయంలో పాము కనిపించడంతో అనుకోకుండా అలా జరిగిందని సియా కట్టుకథ అల్లినట్టు చెప్పారు. ఆ ప్రయత్నం విఫలం కావడంతో ఈ నెల 18న రెండోసారి పక్కా ప్రణాళికతో హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమా నిస్తున్నారు. ఈ ఎ÷-లాన్‌లో కేతన్ తప్పించుకోకుండా ఉండేందుకు చేతన్ కూడా వారిని వెంబడించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. గోయల్, చౌదరీల ఫోన్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఈ విషయాలు బయటపడినట్టు తెలుస్తోంది.

# తిరుమలలో ముగిసిన జేష్ఠ్యాభిషేకం



తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ఆదివారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునః దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ సదాశివరావు, శ్రీమతి జానకి దేవి ,శ్రీమతి సుచిత్ర ఎల్లా, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తిరుచానూరులో జరుగుతున్న శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారు పద్మ పుష్కరిణిలో తెప్పపై విహరించి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పద్మ పుష్కరిణి వద్దనున్న నీరాడ మండపంలో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన తెప్పోత్సవంలో అమ్మవారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు అభయప్రద దర్శనం ఇచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సోమవారం వార్షిక తెప్పోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారు పద్మ పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహించనున్నారు. అనంతరం గరుడ వాహనంపై అమ్మవారు మాడవీధుల్లో విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.



# మళ్లీ మొదటికొచ్చిన పశ్చిమసియా !

ట్రంప్ ప్రపంచానికి పట్టిన పీడలాగా తయారయ్యాడు. అటు దేశ ప్రజలకు, ఇటు ప్రపంచ ప్రజలకు ఎప్పుడీ పీడ విరగడ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. శాంతి చర్చల అనంతరం ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడంతో పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు, చర్యలకు పొంతన లేకుండ ఆపోయింది. దీంతో మళ్లీ యుద్ధం వస్తుందా అన్న భయంలో అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇకపోతే ఇటలీవల చేసుకున్న ఒప్పందాన్ని కూడా ట్రంప్ ఖాతరు చేయలేదు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండిపడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతం కావడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందా అన్న ఆందోళన కలుగుతోంది. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ కూడా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందంటూ ఎవర్ లవ్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీనితో గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైకి ఇరాన్ డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బహ్రెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది. అయితే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కికు'పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజామున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖెష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సమీపతీరంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనికేషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాతరల నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈ దాడులకు సంబంధించి 38 సెకన్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడు లు కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది.అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్ర యత్నాలు మొదలుపెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సంప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ కూడా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల కూటమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా చేసే ప్రతీ దాడికీ తమ ప్రతిదాడి

ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణను అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇరాన్ మళ్లీ కాల్పు ల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడంలేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. అదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు రావాల్సిన మరో 15కు పైగా నౌకలు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. వీటిలో భారతీయ జెండా గల 10 నౌకలు ఉన్నాయి. వాటిలో నాలుగు ఎరువులను, మరొకటి ఇంధనాన్ని తీసుకురానున్నాయి. ఇప్పుడు ఉద్రిక్తతల కారణంగా పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన కలుగుతోంది.

## పశ్చిమాసియా ఉద్రిక్తలకు తాత్కాలిక చర్యలు

పశ్చిమాసియాలో ఇటీవల మళ్లీ చెలరేగిన ఉద్రిక్తతలకు తాత్కాలికంగా విరామం లభించనుంది. అమెరికా, ఇరాన్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. చర్చలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో పరస్పర దాడులను నిలిపివేయాలని ఒక ఒప్పందానికి వచ్చాయి. అలాగే మంగళవారం ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లోని దోహాలో సమావేశం కానున్నారు. ఈ చర్చల్లో హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, వాణిజ్య రవాణా పునరుద్ధరణ, ప్రాంతీయ స్థిరత్వం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## 7వ వార్డులో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**-ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కృషి చేసిన కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్**



చేర్యాల పట్టణంలోని 7వ వార్డు రాజీవ్ నగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. స్థానిక కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ సమస్యను గుర్తించి విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేశారు. దీంతో రాజీవ్ నగర్ ప్రాంత ప్రజలకు లో వోల్టేజ్ సమస్య నుంచి ఉపశమనం లభించనుంది. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్‌కు, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడెపు చంద్రయ్య, పోతుగంటి యాదగిరి, వేముల నరసింహులు, పోలోజు ఆంజనేయులు, పాక శ్రీను, నీలం వినయ్, రాములు, జోగు శ్రీధర్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



**-సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా ముందుకొచ్చిన చిలుకూరి కిరణ్**

జనగామకు చెందిన చిలుకూరి కిరణ్, స్టార్ హెల్త్ సేల్స్ మేనేజర్, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా జడ్పీహెచ్‌ఎస్ నాగపురి పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. సంఘసేవకుడు, ఉపాధ్యాయుడు అందే విజయ్ కుమార్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా తన వంతు సహాయంగా 10 మంది నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 నోటుబుక్స్ చొప్పున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య మాట్లాడుతూ, “మానవ సేవయే మాధవ సేవ” అనే భావనతో పేద విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించడంఅభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న చిలుకూరి కిరణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీనివాస్‌కు అంతర్జాతీయ అవార్డు!




నిరంతరం సామాజిక సేవ, ఉచిత వైద్య సేవలు, మానవతా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ చేర్యాల ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ చెరుకు శ్రీనివాస్ కి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (LCIF) అందించే ప్రతిష్ఠాత్మక ‘ఉత్తమ ఎల్‌సీఐఎఫ్’ పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. లయన్స్ క్లబ్ వరంగల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వార్షిక మహోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య ముఖ్య అతిథిగా హాజరై.. డాక్టర్ చెరుకు శ్రీనివాస్ కి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

**డాక్టర్ శ్రీనివాస్ సేవలు ఆదర్శప్రాయం: డిస్ట్రిక్ట్ గవర్నర్**

ఈ సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ.. సమాజంలో నిరుపేదలకు, అవసరమైన వారికి సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఆ ఆశయాలకు అనుగుణంగా చేర్యాల ప్రాంతంలో డాక్టర్ చెరుకు శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అత్యంత ఆదర్శప్రాయమైనవని కొనియాడారు. వృత్తి రీత్యా వైద్యులైనప్పటికీ.. సామాజిక బాధ్యతతో ఉచిత వైద్య శిబిరాలు, సహాయక చర్యలు చేపట్టడం వల్లే ఈ అంతర్జాతీయ అవార్డు లభించిందన్నారు.

**ఈ గౌరవం ప్రతి లయన్ సభ్యుడిది: డాక్టర్ చెరుకు శ్రీనివాస్**

అంతర్జాతీయ పురస్కారాన్ని అందుకున్న అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం తన ఒక్కరికే కాకుండా, క్షేత్రస్థాయిలో సేవా కార్యక్రమాల్లో తనతో పాటు అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్క లయన్స్ క్లబ్ సభ్యుడికి దక్కుతుందని వినమ్రంగా ప్రకటించారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా నిరుపేదలు, , అట్టడుగు వర్గాల వారికి మరింత అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ అంతర్జాతీయ ఆశయ సాధనకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. వివిధ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, లయన్స్ ప్రతినిధులు శ్రీనివాస్ ను అభినందించారు.

## అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ

**-సేవలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ గొర్రె శ్రీనివాస్**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు సోమవారం స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో యూనిఫామ్స్ పంపిణీ చేయగా, గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, బాలామృతం వంటి పోషకాహార పదార్థాలు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పనకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ద్వారా గ్రామాభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గీత, షబానా, అంగన్వాడీ టీచర్ బాల నరసవ్వ, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు:

## మద్దూరు ఎస్ఐ అసిఫ్



ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మద్దూరు ఎస్ఐ అసిఫ్ హెచ్చరించారు. మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన సుంకోజు శ్రీశైలం ఇటీవల వాట్సాప్‌లో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా పదేపదే పోస్టులు పెడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నట్లు గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అసిఫ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మంచి ప్రవర్తనతో ఉండాలని, ప్రజల్లో ఉద్రిక్తతలు, అపోహలు సృష్టించే చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడకూడదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియా వేదికల్లో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు చేసే వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ అసిఫ్ హెచ్చరించారు.

## మహనీయుల విగ్రహం వద్ద శ్రమదానం



బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే--సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద సోమవారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రతను కాపాడేందుకు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో రావుల నర్సయ్య, సంగెం మధు, ఐలేని నర్సింహా రెడ్డి, ఎలిగే సతీష్, బోనగం రమేష్, బోనగిరి రాయలింగం, దేవదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహనీయుల విగ్రహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చూపిన సామాజిక సంస్కరణల మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని పరిశుభ్రతతో పాటు సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని మా అనుమానం



దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని, ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ వేదికగా కవిత మీడియాతో మాట్లాడారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని, వీటిని తొలగించేందుకు ఏడేళ్లు పట్టిందని ప్రస్తావించారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలో కేవలం 800 ఓట్లు మాత్రమే తొలగించారని కవిత అన్నారు. కొడంగల్‌లో తాము వెరిఫై చేస్తే 33వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని ఫలితాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో డూప్లికేట్ ఓట్లు చాలా ఉన్నాయని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి 32వేల మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈ డూప్లికేట్ ఓట్లతోనే రేవంత్‌రెడ్డి గెలిచారని తమకు అనుమానం ఉందని చెప్పారు. కర్ణాటక నుంచి నోటు ట్రాన్స్‌ఫర్‌తో పాటు ఓటు ట్రాన్స్‌ఫర్ అయిందా అనే అనుమానం తమకు కలుగుతోందని కవిత పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య ఉన్న డేటాను పరిశీలించాలని, ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ‘సర్’ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రాల మధ్య ఉన్న డేటాను వెంటనే పరిశీలించాలని సూచించారు. హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లకు ఏపీలో కూడా ఓటు ఉందని, ఎక్కడైనా ఒక చోటు మాత్రమే ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఇంటర్ స్టేట్ డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. ఎన్నికల సంఘానికి ఈ విషయాలపై ఫిర్యాదు చేస్తామని కవిత పేర్కొన్నారు.

## కేజీబీవీలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీలలో) విద్యార్థులందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట గ్రామంలో గల కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణను మొత్తం నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వర్షాకాలం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటి వారికి చెప్పిన సబ్జెక్టులను అడిగారు. వాటిల్లో నుంచి పలు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో లెక్కలు చేయించారు. సరిగ్గా లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను నాలుగు జట్లుగా విభజించి, వారితో జంబుల్ వర్డ్స్ అరేంజ్మెంట్ ఆటను ఆడిపించారు. విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఉత్సాహం చూపాలన్నారు. వసతి గృహంలో వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య ఉందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగానే, స్పందించిన కలెక్టర్ ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని




తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com